విశాఖపట్టణం
శుక్రవారం 9 అక్టోబర్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 238 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## నటుడు నానా పటేకర్ ఇక లేరు



గుండెపోటుతో కన్నుమూత

మూడు జాతీయ పురస్కారాలు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు

ప్రతిష్ఠాత్మక పద్మశ్రీని అందుకున్న విలక్షణ నటుడు

2



## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

అప్పటివరకు ఆందోళన ఆగదు

రాజ్ ఘాట్ కు 300 మంది ఇండీ కూటమి ఎంపీలు

ఆ నలుగురిని చట్టం ముందు నిలబెడతాం

లోకసభలో విపక్ష నేత రాహుల్ గాంధీ హెచ్చరిక

రాష్ట్రపతిని కలిసేందుకు యత్నాలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

స్వాతంత్రం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్‌కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా ..మిగతా 2లో

# గోదావరి-కావేరి అనుసంధానం

ఈ నదుల కలిపితే దక్షిణాదికి నీటి కొరత రాదు

వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం

పోలవరానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి

పుష్కరాల అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం కావాలి

ఎల్ నినో ప్రభావ నష్టం నుంచి ఆదుకోవాలి

ప్రధానికి చంద్రబాబు నివేదన





(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. గోదావరి పుష్కరాలు, దక్షిణాది నదుల అనుసంధానం సహా పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానంపై సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించారంటూ, ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారని, క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు.

దూరదృష్టి, స్పష్టమైన లక్ష్యం, దృఢమైన నిర్ణయాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచ శక్తిగా మలిచారని ప్రధానిని కీర్తించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో భారత దేశ గమనాన్ని మార్చారని ప్రధానితో చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేసి వికసిత్ భారత్ వైపు దేశాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ గౌరవాన్ని, విశ్వసనీయతను మరింత పెంచేలా తోడ్పడ్డారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజల తరపున ప్రధానికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన వివిధ కీలక ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వ్యవసాయ, ఇరిగేషన్ వంటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. నీటిపారుదల రంగానికి సంబంధించి పోలవరం ప్రాజెక్టు తాజా నివేదికతో పాటు ..మిగతా 2లో

# జీఎస్టీ ఉల్లంఘనల అరెస్టులు కుదరవ్

అరెస్టు చేసే అధికారాన్ని తొలగింపు

ప్రాసిక్యూషన్ పరిమితి రూ. కోటి నుంచి రూ.5కోట్లకు పెంపు

కీలక నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ కౌన్సిల్




(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

జీఎస్టీ కౌన్సిల్ గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటి అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచింది. జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన ..మిగతా 2లో

## పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదు

వ్యక్తుల కంటే వ్యవస్థలకే ప్రాధాన్యం

సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి

కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయాలి

ఐటీడీపీ సమీక్షలో మంత్రి నారా లోకేశ్

2

## దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్



గ్రామీణ ప్రాంతాల్లో మూడు కిలోవాట్లు

పట్టణాల్లో ఐదు కిలోవాట్ల మేర ఫ్రీ

ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

2




## ఎవరికి ఏ సీటు..?

మేయర్ స్థానాలపై కూటమి కసరత్తు

కాకినాడ, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరుపై జనసేన కన్ను

విశాఖ, రాజమండ్రి స్థానాలను కోరుతున్న బీజేపీ

నెల్లూరు అభ్యర్థిని ప్రకటించిన వైసీపీ

(అమరావతి - జయజయహే)

లోకల్ వార్ కోసం ఎవరి వ్యూహాలు వారివే అన్నట్లుగా మారాయి. ముఖ్యంగా కూటమి పార్టీలు కీలక నగరాల్లోని మేయర్ స్థానాలపై అప్పుడే కర్చీఫ్‌లు వేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారైన వెంటనే సీట్ల సర్దుబాటులో భాగంగా ముందుగా మేయర్ సీట్ల అంశంపైనే క్లారిటీ వచ్చే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇంతకీ ఏ పార్టీ ఎక్కడ పాగా వేయాలనుకుంటోంది ? ఎవరి లెక్కలు ఎలా ఉన్నాయి ? అంటే తాజా రాజకీయాలు సమాచారం మేరకు.. స్థానిక ఎన్నికలను ఏపీలోని అధికార కూటమి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మూడు పార్టీలు కలిసి మరోసారి భారీ విజయం సాధించాలని ప్లాన్ చేసుకుంటున్నాయి. అందుకు తగ్గట్టుగానే సన్నాహక సమావేశాలు ..మిగతా 5లో

# గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ హబ్‌గా ఏపీ

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో టాప్

714 ప్రాజెక్టులకు పైప్ లైన్ సిద్ధం

247 ప్రాజెక్టులకు క్షేత్రస్థాయిలో శ్రీకారం

నవిగేటింగ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్ థీమ్‌తో విశాఖలో సీఐఐ సదస్సు

సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు




ఢిల్లీలో 31వ సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ - 2026కు హాజరు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

అంతర్జాతీయ పెట్టుబడుల రాజధానిగా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. న్యూఢిల్లీలోని భారత్ మంటపంలో గురువారం జరిగిన 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల ఇన్వెస్ట్‌మెంట్ పైప్‌లైన్ సిద్ధమైందని ఆయన ప్రకటించారు. ఇందులో ఇప్పటికే రూ. 16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులకు సంబంధించి జీవోలు విడుదల కాగా, రూ. 4.7 లక్షల కోట్ల విలువైన 247 ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించుకున్నాయని, వీటి ద్వారా ఏకంగా 7.1 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని వివరించారు. ఏపీలో ..మిగతా 4లో

## జగన్ మతం మార్చుకోవాలి

క్రిస్టియన్ల వద్దకు వాళ్ల వాడిగా రెడ్డిల వద్దకు ఆ వర్గీయుడుగా రాజకీయాలు

నిజంగా ఓట్లు కావాలంటే హిందూ మతంలోకి రావాలి

మేం అధికారంలోకి వస్తే టీటీడీ బోర్డులో పీఠాధిపతులకు చోటు

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు

2

## దసరాకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

5,261 ప్రత్యేక సర్వీసులు



2

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

**మొదటి పేజీ తరువాయి...**

నివాళులర్పించారు. ఢిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్టు తెలిపారు. అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ



నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు.

"రాజ్యసభ, లోక్‌సభలకు చెందిన సుమారు 300 మంది ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలపాలని భావిస్తున్నారు. రెండు రోజులుగా మమ్మల్ని నిరసన చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. మొదటి రోజు, మమ్మల్ని ఎన్నికల సంఘం కార్యాలయం బయట అడ్డుకున్నారు. ఆ తర్వాత, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలపాలని మేము భావించాము. బుధవారం మీరు చూసినట్లుగా, మమ్మల్ని అక్కడ కూడా అడ్డుకున్నారు. మా వాళ్లపై దాడులు చేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. వాస్తవం ఏమిటంటే నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్, మోహన్ భగవత్‌లు ఒక నేరపూరిత కుట్ర ద్వారా దేశాన్ని హైజాక్ చేశారు. రాజ్యాంగాన్ని నాశనం చేశారు. ఓట్లను దొంగిలించారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రతిపక్షంగా మేము హామీ ఇస్తున్నాం. వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం. ఈ నలుగురిని చట్టం ముందు నిలబడటాన్ని మీరు చూస్తారు అని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు.

**రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరిన ఇండీ**

ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు.



# పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదు

**వ్యక్తుల కంటే వ్యవస్థలకే ప్రాధాన్యం**

**సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి**

**కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయాలి**

**ఐటీడీపీ సమీక్షలో మంత్రి నారా లోకేశ్**

(మంగళగిరి - జయజయహే)

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేశ్ చెప్పారు. వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్‌లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

# దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

**గ్రామీణ ప్రాంతాల్లో మూడు కిలోవాట్లు**

**పట్టణాల్లో ఐదు కిలోవాట్ల మేర ఫ్రీ**

**ప్రకటించిన మంత్రి నారా లోకేశ్**

(అమరావతి - జయజయహే)

దసరా పండుగ వేళ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దసరా నవరాత్రుల సందర్భంగా దుర్గాపూజ నిర్వాహకులకు శుభవార్త తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా దుర్గాదేవి మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి పొందిన దుర్గాదేవి మండపాలకు ఈ ఉచిత విద్యుత్ సదుపాయం వర్తించనున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లు, పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. దుర్గామాత దివ్య స్ఫూర్తిని స్మరించుకుంటూ సమాజమంతా కలిసి పండుగను జరుపుకుంటున్న వేళ.. ప్రభుత్వం తరఫున ఈ సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దుర్గాపూజ నిర్వాహకులు, ఏపీ ప్రజలకు మంత్రి లోకేశ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జీఎస్టీ ఉల్లంఘనల

# అరెస్టులు కుదరవ్

**మొదటి పేజీ తరువాయి...**

అమలు, ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు. ఇప్పటివరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశంతో సంస్కరణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి. అదే సమయంలో జీఎస్టీ కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించే పరిమితిని కూడా భారీగా పెంచారు. ఇప్పటివరకు రూ.1 కోటి పన్ను ఎగవేతకు సంబంధించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ ప్రారంభించే అవకాశం ఉండగా.. ఇకపై ఆ పరిమితిని రూ.5 కోట్లకు పెంచారు. అంటే రూ.5 కోట్లకు లోబడిన పన్ను ఎగవేత కేసుల్లో క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు వెళ్లే అవకాశం తగ్గనుంది. ఈ మార్పులను పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయడం, వ్యాపార సంస్థలపై అనవసరమైన చట్టపరమైన ఒత్తిడిని తగ్గించడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. జీఎస్టీ 2.0లో భాగంగా కేవలం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నిబంధనలే కాకుండా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వ్యవస్థలో మార్పులు, రిఫండ్లను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం వంటి పలు అంశాలపై కూడా కౌన్సిల్ దృష్టి సారించింది. మొత్తంగా చూస్తే, జీఎస్టీ అమలులో కఠినమైన క్రిమినల్ చర్యల కంటే పన్ను వసూళ్లు, అనుసరణ, సులభమైన వ్యాపార విధానాలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తాజా నిర్ణయాలు ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి రావడానికి అవసరమైన చట్టపరమైన సవరణలు, తదుపరి ప్రక్రియ కూడా కీలకం కానున్నాయి.



# జగన్ మతం మార్చుకోవాలి

**క్రిస్టియన్ల వద్దకు వాళ్ల వాడిగా**

**రెడ్డిల వద్దకు ఆ వర్గీయుడుగా రాజకీయాలు**

**నిజంగా ఓట్లు కావాలంటే హిందూ మతంలోకి రావాలి**

**మేం అధికారంలోకి వస్తే టీటీడీ బోర్డులో పీఠాధిపతులకు చోటు**

**మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు**

(తిరుపతి - జయజయహే)

వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసిన అనంతరం సరికొత్త రాజకీయ ప్రయాణానికి సిద్ధమవుతున్న రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తిరుపతి వేదికగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాబోయే కొత్త రాజకీయ పార్టీ మూడో స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కులాన్ని, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మతాన్ని రాజకీయాల కోసం దారుణంగా వాడుకుంటున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి సామాజికవర్గం వద్దకు వెళ్లి తాను క్రిస్టియన్‌నని, ముస్లింల వద్దకు వెళ్లి సెక్యులర్‌నని చెబుతూ స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా తాము రాబోతున్నామని స్పష్టం చేసిన విజయసాయిరెడ్డి, తమ పార్టీ అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిని పూర్తిగా రద్దు చేస్తామని సంచలన ప్రకటన చేశారు. ఇకపై టీటీడీ బోర్డులో రాజకీయ నాయకులకు ఎలాంటి ప్రవేశం ఉండదని, కేవలం పీఠాధిపతులు, మఠాధిపతులు, ఆధ్యాత్మిక వేత్తలతోనే ధార్మిక బోర్డును ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, తిరుపతి క్షేత్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడంతో పాటు, ప్రపంచస్థాయి హిందూ ధార్మిక సంస్థను తిరుపతిలో నెలకొల్పుతామని భారీ హామీలు ఇచ్చారు. వైఎస్ జగన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ గారూ.. మీకు రెడ్ల ఓట్లు నిజంగా కావాలనుకుంటే మళ్లీ స్వధర్మానికి, హిందూ మతానికి తిరిగి రండి. అప్పుడే మీ పేరులోని జగన్మోహన్ రెడ్డి అనే పదానికి నికరమైన సార్థకత చేకూరుతుంది అని హితవు పలికారు. ఇదే క్రమంలో విదేశీ అక్రమ వలసలు, రోహింగ్యాల అంశంపై సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, బర్మా నుంచి వచ్చిన అక్రమ రవాణాదారులు ఏపీలోని గ్రామాల్లో నివసిస్తున్నారని, దీనివల్ల పౌరులు మైనారిటీలుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఓటర్ల జాబితా నుంచి నిజమైన పౌరుల పేర్లు తీస్తే తప్పే కానీ, ఇటువంటి డూప్లికేట్ ఎంట్రీలు, అక్రమ సెటిలర్ల పేర్లను తొలగించడంలో ఎలాంటి తప్పులేదని సమర్థించారు. ఇక తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం, నెయ్యి కొనుగోలు వివాదంపై చంద్రబాబు ప్రభుత్వాన్ని విజయసాయిరెడ్డి నిలదీశారు. మార్కెట్‌లో కిలో మంచి నెయ్యి ధర రూ. 1000 ఉంటే, ఇందాపూర్ డైరీ పేరుతో కేవలం రూ. 658 లకే తిరుమలకు నెయ్యిని ఎలా సప్లై చేస్తున్నారని ప్రశ్నించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కిలో నెయ్యిని రూ. 320 నుంచి రూ. 411 మధ్య కొనుగోలు చేశారని గుర్తుచేసిన ఆయన, కిలోకు రూ. 250 చొప్పున అన్‌అఫీషియల్ పేమెంట్లు జరిగాయని వస్తున్న ఆరోపణలపై కూటమి ప్రభుత్వం నోరు విప్పాలని, చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ మీట్ ద్వారా విజయసాయిరెడ్డి అటు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని, ఇటు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఒకేసారి టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో హిందూత్వ కార్డ్, టీటీడీ ప్రక్షాళన అంశాలే ప్రధాన అజెండాగా తమ కొత్త పొలిటికల్ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందనే స్పష్టమైన సంకేతాలను ఆయన ఈ సమావేశం ద్వారా పంపించారు.

# దసరాకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

**5,261 ప్రత్యేక సర్వీసులు**

(అమరావతి - జయజయహే)

దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. పండుగ సందర్భంగా 5,261 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచేలా ఏపీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. దసరా పండగ సందర్భంగా ఈ నెల 16 నుంచి 25 వరకు ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం 5,261 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌కు 1,186, విశాఖకు 440, బెంగళూరుకు 475, చెన్నైకి 153, తిరుపతికి 247, రాజమహేంద్రవరానికి 347 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# గోదావరి-కావేరి అనుసంధానం

**మొదటి పేజీ తరువాయి...**

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాదిలోని ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సమృద్ధిగా నీరు అందుతుందని ప్రధానికి తెలిపారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీఏ ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని.. ఇప్పుడు నదుల అనుసంధాన ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు ఏపీలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని ప్రధానిని సీఎం కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. దేశ, విదేశాల నుంచి సైతం గోదావరి పుష్కరాలకు భక్తులు తరలివస్తారని ముఖ్యమంత్రి వివరించారు.

**రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం**

ఏపీలో ఎల్ నినో ప్రభావంతో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రధానికి సీఎం చంద్రబాబు వివరించారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర సహకారంతో మదనపల్లె కేంద్రంగా ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా మోదీకి తెలిపారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు.

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర సహకారాన్ని సీఎం చంద్రబాబు కోరారు. రాజధాని అమరావతిలో చేపడుతున్న ఔటర్ రింగ్ రోడ్డు వంటి అంశాలపైనా మోదీతో చర్చించారు. విశాఖ మెట్రోను మంజూరు చేయాలని, అలాగే బీచ్ రోడ్డు నిర్మాణం గురించి వివరించారు. 2047 నాటికి రాష్ట్రంలో అందరికీ అభివృద్ధి ఫలాలు సమానంగా అందేలా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ గురించి ప్రధానికి సీఎం చంద్రబాబు తెలిపారు.

# నటుడు నానా పటేకర్ ఇక లేరు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన నటన, సంభాషణల శైలితో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్న ప్రముఖ సీనియర్ నటుడు నానా పటేకర్ ఇకలేరు. 75 ఏళ్ల వయసున్న ఆయన గోవాలోని తన నివాసంలో గురువారం వేకువజామున గుండెపోటుకు గురై కన్నుమూశారు. నానా పటేకర్ అకస్మాత్తుగా అచేతనంగా పడిపోవడంతో కుటుంబ సభ్యులు, సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించే యత్నం చేశారు. మణిపాల్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం చీఫ్ డాక్టర్ శేఖర్ సాల్కర్ అందించిన వివరాల ప్రకారం.. వేకువజామున 5:20 గంటల ప్రాంతంలో ఆయన గుండెపోటుకు గురయ్యారు. ఆసుపత్రి వైద్య బృందం సుమారు 45 నిమిషాల పాటు నిరంతరాయంగా సీపీఆర్ అందించి ఆయనను కాపాడేందుకు ఆఖరి వరకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అనంతరం ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై మెడికో-లీగల్ కేస్ నమోదు చేశామని, నియమావళి ప్రకారం పోస్టుమార్టం నిర్వహించనున్నామని డాక్టర్ శేఖర్ సాల్కర్ వెల్లడించారు. 1978లో వచ్చిన గమన్ సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, నాలుగు దశాబ్దాలకు పైగా హిందీ, మరాఠీ చిత్రసీమలో చెరగని ముద్ర వేశారు. పరిందా , క్రాంతివీర్ , అబ్ తక్ ఛప్పన్ , గాంధీజీ తో అప్నా బంధు హై , వెల్‌కమ్ వంటి ఎన్నో అద్భుతమైన చిత్రాల్లో ఆయన పోషించిన పాత్రలు ఎప్పటికీ చిరస్మరణీయం. మూడసార్లు జాతీయ చలనచిత్ర పురస్కారాలు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులతో పాటు భారత ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని కూడా ఆయన అందుకున్నారు.

# నైరుతి తిరోగమనం

**తెలుగు రాష్ట్రాల నుంచి తిరుగుముఖం**

**అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

వర్షాకాలం సీజన్ ముగిసింది.. గత మే నెలలో దేశంలోకి ఎంట్రీ ఇచ్చిన నైరుతి రుతుపవనాలు తిరుగుముఖం పట్టాయి. మహారాష్ట్రలోని మిగిలిన ప్రాంతాలు, గోవా, కర్ణాటక, తెలంగాణ, ఒడిశాలలోని కొన్ని ప్రాంతాలు, అలాగే జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లలోని మరికొన్ని ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు మరింతగా వెనక్కి తగ్గాయి. ప్రస్తుతం ఈ తిరోగమణ రేఖ సుపాల్, రాంచీ, సుందర్‌గఢ్, బర్గఢ్, బిజాపూర్, హైదరాబాద్, బెళగావి, పంజిమ్ మీదుగా సాగుతోంది. తెలంగాణలో ఈ రేఖ తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, జనగాం, భూపాలపల్లి గుండా వెళుతోంది. రాబోయే 3 నుంచి 4 రోజుల్లో తూర్పు భారతదేశం, ఉత్తర ద్వీపకల్పంలోని మరికొన్ని ప్రాంతాలతో పాటు ఈశాన్య భారతదేశంలోని అనేక ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు మరింతగా తిరోగమించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. మరికొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచానా వేసింది. మరోవైపు తూర్పు ఉత్తర ప్రదేశ్ నుండి రాయలసీమ వరకు, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మీదుగా సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగిన ద్రోణి బలహీనపడిందని.. ఆంధ్రప్రదేశ్, యానాంలపై దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయని.. దీని ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో రాబోయే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గురు, శుక్రవారాల్లో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులు సంభవించవచ్చు. గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే వీలుంది. శనివారం ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా జల్లులు కురిసే అవకాశముంది. గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇక రాయలసీమలో గురు, శుక్రవారాల్లో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశముంది. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచవచ్చని.. శనివారం ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా జల్లులు కురిసే అవకాశముంది. గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి

**రూ.3.31కోట్లతో 36 కేంద్రాలకు 216 అధునాతన కంప్యూటర్లతో శిక్షణ**

**మైనారిటీ యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి**

**మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి, అక్టోబరు 08 (జయ జయహే)**



రాష్ట్రం లో మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.గురువారం మంగళగిరి లోని ఉర్దూ అకాడమీ కార్యాలయం లో చైర్మన్ ఫారూక్ షుబ్లీ అధ్యక్షతన రూ.3.31 కోట్లతో 216 కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్ లు కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ల(సిటీసిలు) కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి గా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై మాట్లాడారు. రాష్ట్రం లోని ఉర్దూ కంప్యూటర్ శిక్షణా కేంద్రాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసి, యువతకు మెరుగైన కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ నైపుణ్యాలు, ఉపాధికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ కు శ్రీకారం చుట్టిందన్నారు. శిక్షణ కేంద్రాలకు కంప్యూటర్లు పంపిణీ లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ చేపట్టిన కార్యాచరణను మంత్రి అభినందించారు.కర్నూలు, నంద్యాల, మంగళగిరి, విశాఖపట్నం, గుంటూరు మరియు మదనపల్లె సిటీసి లను ప్రత్యేకంగా మోడల్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ఉర్దూ సిటిసిల ఆధునీకరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్య,ఉపాధి అవకాశాల విస్తరణకు, ఉర్దూ భాష అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను మైనారిటీ యువత అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , సభ్యుడు మహమ్మద్ అక్రమ్, వక్ఫ్ బోర్డు సీఈఓ అబ్దుల్ ఖాదర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నిజాముద్దీన్, దూదేకుల, నూర్బాష ఫెడరేషన్ డైరెక్టర్ గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.




## సుబ్బారావునగర్‌లో జనసేన జోష్..

### భారీగా చేరికలు

**ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: అనుశ్రీ, వై. శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, జయ జయహే, అక్టోబర్ 9:**

రాజమహేంద్రవరం నగరంలోని 49వ వార్డు సుబ్బారావునగర్‌లో జనసేన పార్టీఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. 49వ వార్డు ఇన్‌చార్జ్ మాసా నానిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఇన్‌చార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, సిటీ అధ్యక్షులు వై. శ్రీనివాస్‌తో పాటు టూరిజం శాఖ డైరెక్టర్ గంటా స్వరూప హాజరయ్యారు.తొలుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి అనుశ్రీసత్యనారాయణ, వై. శ్రీనివాస్, గంటా స్వరూప పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనసేన జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో యువకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరగా, అనుశ్రీ సత్యనారాయణ, వై. శ్రీనివాస్, గంటా స్వరూప వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం , అనుశ్రీ సత్యనారాయణ, వై. శ్రీనివాస్, గంటా స్వరూప కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం లభిస్తోందన్నారు. రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు గిరిజనులు, ఆదివాసీలు, మహిళలు, యువత, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం నగర అభివృద్ధికి జనసేనకు అవకాశం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారని, నగర మేయర్ పదవిని జనసేనకే ఇవ్వాలన్న ఆకాంక్ష ప్రజల్లో ఉందని పేర్కొన్నారు.వై. శ్రీనివాస్‌మాట్లాడుతూపవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు.గంటా స్వరూప మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు, నూతనంగా పార్టీలో చేరిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణంలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఇద్దరి మృతి

**రాజమహేంద్రవరం :జయ జయహే: అక్టోబర్ 9:**



ధవళేశ్వరం:రాజోలు గ్రామంలోని ఎస్‌టిబిఎల్ లేఅవుట్‌లో భవన నిర్మాణ పనుల్లో విషాదం చోటుచేసుకుంది. గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో నిర్మాణ పనుల్లో ఉపయోగిస్తున్న ఇనుప గెడంచికి విద్యుత్ ప్రసారం కావడంతో బిల్డర్, వాచ్‌మెన్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు.మృతులను కాకర్ల చిన్న కృష్ణారెడ్డి (56), మావిరెడ్డి సూర్యారావు (53)గాధవళేశ్వరం పోలీసులు గుర్తించారు. కృష్ణారెడ్డి కడప జిల్లా అట్లూరు మండలం లింగాలకుంటకు చెందినవారు కాగా, ప్రస్తుతం బొమ్మూరులోని నేతాజీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. సూర్యారావు రంగంపేట మండలం చంద్రాడు గ్రామానికి చెందినవారు కాగా, రాజోలు గ్రామంలోని రామాదేవి గార్డెన్స్‌లో నివసిస్తున్నారు.సమాచారం అందుకున్న ధవళేశ్వరం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి. ప్రమాదానికి గల కారణాలపై డీఎస్పీ శివప్రియ, సిఐ గణేష్, ఎస్ఐ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




## న్యాయవాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలి

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని సివిల్ జడ్జి కోర్టు ఎదుట నిడదవోలు బార్ అసోసియేషన్ సభ్యులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. న్యాయవాదుల రక్షణ కోసం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.ఈ దీక్షకు నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కోమ్మిన వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ మద్దతు తెలిపారు. న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నిడదవోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కైకరపు సత్యనారాయణ, ములగాల రవికుమార్, దేవులపల్లి రవిశంకర్, కర్రీ వెంకటరమణ, పేరూరి సాయిబాబా తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ని ఆవిష్కరించిన మంత్రి కొండపల్లి

**విజయనగరం (జయ జయహే)**

విజయనగరం జిల్లాలో డిజిటల్ క్రియేటర్లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్స్ అంతా కలిసి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసుకున్నారు.క్రికెట్ టోర్నమెంట్ కి సంబంధించిన పాస్టర్ ని ఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తన కార్యాలయంలో విడుదల చేశారు. జిల్లాలో ఉండే ఇన్‌ఫ్లుయెన్సర్స్ అందరూ కలిసి ఆదివారం క్రికెట్ మ్యాచులు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.




## మాదకద్రవ్యాలు రవాణా అరికట్టే లక్ష్యంతో రైలులో తనిఖీలు

**పార్వతీపురం జయజయహే**

అక్రమ మత్తు పదార్థాల రవాణాను అరికట్టడం లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు పార్వతీపురం పోలీసులు తెలిపారు . గురువారం పార్వతీపురం మీదుగా వెళ్ళే రైళ్ళలో తనిఖీలు చేపట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు డ్రగ్స్ అక్రమ రవాణా నివారణకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో రైళ్లు, బస్సులు తదితర ప్రజా రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా మత్తు పదార్థాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు,112 కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ ఆపరేషన్‌లో కొమరాడ ఎస్సై జగదీశ్ నాయుడు, ఈగల్ సెల్ ఎస్ఐ భాస్కరరావు, జజూ ఎస్సై అప్పారావు , పోలీసు సిబ్బంది, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్, డాగ్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నాయి.



## లయన్స్ క్లబ్ 200కు పైగా దేశాలలో సామాజిక సేవలు

**ప్రజలకు ఉచిత దంత, కంటి వైద్య శిబిరం**

**భీమవరం ; ( జయ జయహే )**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచ వ్యాప్తంగా 200కు పైగా దేశాలలో సామాజిక సేవలు అందిస్తుందని లయన్స్ జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఆర్వీఎస్ సూర్యనారాయణ రాజు, జిల్లా మాజీ గవర్నర్ సిహెచ్ కృష్ణంరాజు అన్నారు. ఇంటర్నేషనల్ లయన్స్ డే సందర్భంగా గురువారం భీమవరం లయన్స్ క్లబ్, ఫెమినా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్ వబిలిశెట్టి కనకరాజు పుట్టినరోజును పురస్కరించుకుని వారి సౌజన్యంతో తాడేరు రోడ్డులోని జడ్డు బ్రహ్మాజి వృద్ధాశ్రమంలో ప్రజలకు ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బివి రాజు డెంటల్ కాలేజి వారి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా శ్వేతచే కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భీమవరం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోపిశెట్టి మురళీ కృష్ణ, సిరియాల గౌతమ్, ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రీతి మాట్లాడుతూ సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమైయిందని అన్నారు. మానవతా సేవ ద్వారా సమాజాలను బలోపేతం చేయవచ్చునని అన్నారు. లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు వబిలిశెట్టి కనకరాజు మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు బొండా రాంబాబు, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ సౌమ్యులు శాంతిపరులు సమాజసేవలో ముందుంజ వరుసలో ఉండే మనసున్న వ్యక్తి కనకరాజు అని, ఆయన కనకరాజు మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం కనకరాజు ను సత్కరించారు.



## సింగవరంలో టీడీపీలోకి భారీ చేరికలు..

**ఎంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో 100 మంది చేరిక**

**కొయ్యూరు, (జయ జయహే న్యూస్)అక్టోబర్ 9,**

కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ సింగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.రిటైర్డ్ వీడీఓ జనుమూరు చంద్రశేఖర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు కలిపి సుమారు 100 మంది టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఏంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎంవీవీ ప్రసాద్ కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ గాడి శ్రీరామమూర్తి, రాజేంపాలెం సర్పంచ్ పీటా సింహాచలం, మాజీ మార్కెట్ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, లోత భీమరాజు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే ప్రోత్సాహకాలు

**విజయనగరం జయజయహే**

రహదారి ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను తక్షణమే ఆసుపత్రులకు తరలించి, గాయపడిన వ్యక్తుల ప్రాణాలను కాపాడితే ప్రోత్సాహకాలు అందించనున్నట్లు కలెక్టరు ఎన్. రామసుందర్ రెడ్డి పేర్కొన్నారు . గురువారం కలెక్టరేట్ లో రహదారి భద్రతపై సమావేశం నిర్వహించారు . ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రక్షించే వ్యక్తులను ప్రోత్సహించేందుకు 'రహవీర్' అవార్డును ఇవ్వనున్నట్లుగా తెలిపారు. ఇందుకు సంబంధించిన వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేకంగా ఒక కమిటీని నియమిస్తున్నామన్నారు. ప్రమాదాల్లో మరణించిన కేసుల్లో పోలీసు, ఆర్టీఎ, సంబంధిత ఇతర శాఖల అధికారులు బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రమాదం జరుగుటకు కారణాలను గుర్తించి, ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలు కారణంగా గత ఏడాదిలో 200 కేసులు నమోదు కాగా, వాటి సంఖ్య 160 కేసులకు పరిమితమయ్యిందన్నారు. ప్రమాదాల్లో మరణాలను కూడా దాదాపు 40వరకు తగ్గించగలిగామన్నారు. డ్రంకన్ డ్రైవింగు, మైనరు డ్రైవింగు, ఓవర్ స్పీడు రహదారి ప్రమాదాలకు ప్రధానమైన కారణాలుగా గుర్తించామన్నారు. ఈ తరహా నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ లను ఆకస్మికంగా చేపడుతున్నామన్నారు. రహదారి ప్రక్కనే వాహనాలను పార్కింగు చేయకుండా పెట్రోలింగు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రమాదాలు జరుగుటకు కారణాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, మళ్ళీ ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ పి.సౌమ్యలత, డిటిసి డి.మణికుమార్, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసి, ఎక్సైజ్, ఈగల్, ఎన్.హెచ్.ఐ.ఎ., మహిళా, శిశు సంక్షేమ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్థిక రంగంలో నాలుగు ఊహించని పరిణామాలు

(సి.హెచ్. ప్రతాప్)

### వడ్డీ రేట్ల పెంపుతో ఆర్‌బీఐ కఠిన సంకేతం

ద్రవ్యోల్బణ ఒత్తిడులు, అంతర్జాతీయ అనిశ్చితి మధ్య భారతీయ రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.50 శాతానికి చేర్చింది. నాలుగేళ్ల అనంతరం తీసుకున్న ఈ నిర్ణయం ద్రవ్యోల్బణ నియంత్రణకు ఆర్‌బీఐ ఇస్తున్న ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తోంది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సర జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి పెంచడం దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సంకేతంగా నిలిచింది. అయితే వడ్డీ రేట్ల పెంపు కారణంగా గృహ, వాహన, వ్యాపార రుణాల ఈఎంఐలు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది.

### మార్కెట్లలో అమ్మకాల సునామీ

ఆర్‌బీఐ నిర్ణయం, విదేశీ పెట్టుబడిదారుల భారీ అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల ప్రభావంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు కుదేలయ్యాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకు పైగా పతనమవగా, నిఫ్టీ కీలక




మద్దతు స్థాయిలను కోల్పోయింది. పెట్టుబడిదారుల సంపదలో లక్షల కోట్ల రూపాయల మేర కోత పడినట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బ్యాంకింగ్, ఆటో, ఎఫ్‌ఎంసీజీ రంగాల షేర్లలో విక్రయ ఒత్తిడి ప్రధానంగా కనిపించగా, పెట్టుబడిదారులు జాగ్రత్త ధోరణి అవలంబిస్తున్నారు.

### రూపాయిపై పెరుగుతున్న ఒత్తిడి

డాలర్ బలపడటం, ముడి చమురు ధరలు అధిక స్థాయిలో కొనసాగడం, విదేశీ నిధుల వెలివేత కారణంగా రూపాయి విలువపై ఒత్తిడి మరింత పెరిగింది. అమెరికన్ కరెన్సీతో పోలిస్తే రూపాయి చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి అత్యంత చేరువలో ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. బలహీన రూపాయి కారణంగా దిగుమతి బిల్లులు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణం మళ్లీ ఊపందుకునే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు రిజర్వ్ బ్యాంక్ పలు చర్యలు చేపడుతున్నప్పటికీ అంతర్జాతీయ పరిణామాలు సవాలుగా మారాయి.

### జీఎస్‌టీ 2.0కు మార్గం సుగమం

వ్యాపార వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో కీలక సంస్కరణలపై చర్చ ప్రారంభమైంది. పన్ను వ్యవస్థను మరింత పారదర్శకంగా, వ్యాపారానుకూలంగా మార్చే చర్యలపై దృష్టి కేంద్రీకృతమైంది. అరెస్ట్ అధికారాల పునఃసమీక్ష, కొన్ని నేరాల డీక్రిమినలైజేషన్, రీఫండ్ వ్యవస్థ సరళీకరణ, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ విధానాల్లో మార్పులు పరిశీలనలో ఉన్నాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అనుకూలంగా నిర్ణయాలు వెలువడితే దేశంలో వ్యాపార వాతావరణం మరింత మెరుగుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలు -2026

## ఒత్తిడి నిర్వహణ సానుకూల వైఖరులు - భావోద్వేగల నియంత్రణ ఆరవ రోజు ప్రత్యేక శీర్షిక

## ఆధునిక సమాజాన్ని వేధిస్తున్న నిశ్శబ్ద మహమ్మారి.... ఒత్తిడి..!!

ఒత్తిడి.! ఒత్తిడి.! ఒత్తిడి.! ఎనిమిది నుండి 80 సంవత్సరాలు వయసు సంబంధం లేకుండా అందరూ ఎదుర్కొనేది ఒత్తడి. అసలు ఒత్తిడికి గురి అయ్యే సందర్భాలు ఏమిటి? ఎందుకు ఒత్తిడి కలుగుతుంది? ఒత్తిడి వలన ఎందుకు ప్రమాదం జరుగుతుంది? ఒత్తిడి గురైతే మనలో ఆలోచనలు ఎందుకు కోల్పోతాము? ఈ ప్రశ్నలు అన్ని రోజూ నిత్యం మనలో మెదిలే ప్రశ్నలు.

ఒత్తిడి అనగా శరీరం, మనసు భరించలేనంత విపరీత ఆలోచన. భయం వలన జీవనంలో అన్నింటినీ కోల్పోతాము భయం అనగా ఏమిటి? ఏదో జరుగుతుంది ఏమైనా జరిగితే మనకు నష్టం అవుతుంది? అని ఎన్నో రకాలైన ప్రతికూల ఆలోచనలే భయం.

సమాజంలో మనిషి చంద్రమండలం వరకు వెళ్లి వస్తున్నాడు కానీ మనసులో ఉన్న ఒత్తిడిని దూరం చేయలేకపోతున్నాడు. ఉదయం లేచిన నుండి రాత్రి నిదురించే వరకు టెన్షన్... టెన్షన్..ఒత్తిడి అనేది సాధారణ పదం కాదు. డబ్ల్యూ.హెచ్.ఓ హెచ్చరిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సవాలు.




### ఒత్తిడికి ప్రధాన కారణాలు

1. మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయం గడపడం.
2. ప్రకృతికి దూరంగా ఉండడం ఏసీ గదుల్లో గడపడం.
3. మట్టి వాసన, చెట్ల చల్లదనం, తోట పని లేకపోవడం.
4. సోషల్ మీడియాలో, ఫోన్లో,స్టేటస్,లో ఉన్న ఫొటోలు వీడియో లు చూసి ఇతరులతో పోల్చుకోవడం దీని వలన అధిక ఒత్తిడి కి లోనవుతున్నారు.

### ఒత్తిడి వలన జరిగే నష్టాలు

ఒత్తిడి అనేది కేవలం మానసిక సమస్య కాదు. దీర్ఘకాలిక ఒత్తిడి వలన అధిక రక్తపోటు, మధుమేహం, హృద్రోగులు గులుగా మారే అవకాశం, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, నిద్రలేమి కాలేయ సంబంధిత ఇబ్బందులు, కుటుంబ సంబంధాలు కుటుంబ వ్యవస్థ దెబ్బతీసే పరిస్థితి లోనవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### ఒత్తిడికి అసలైనపరిష్కారం ప్రకృతి మాత్రమే

ఆసుపత్రిలో ఖరీదైన మందులతో పరిష్కారం కాదు. మన జీవనశైలి లో పరిష్కారం ఉంది. ప్రకృతిలో ఉన్న సహజత్వాన్ని ఆస్వాదించాలి.ప్రతిరోజు కొంత సమయం సూర్యోదయాన్ని చూసి అప్పుడు రోజును ఆరంభించాలి. పక్షులలో ఉన్న స్నేహమాధుర్యాన్ని చూసి గ్రహించుకోవాలి. వెన్నెలలో ఉన్న చల్లదనాన్ని చవి చూడాలి ఇంటి లో శీతల గదుల్లో జీవనాన్ని గడపకుండా, ఆరుబయట పల్లె వాతావరణం లో ఉన్న ప్రకృతిని ఆస్వాదిస్తూ జీవనాన్ని గడపాలి ప్రకృతితో మమేకమై సహజసిద్ధంగా ఏర్పడ్డ చెట్లను మొక్కలను పువ్వులను పువ్వులలో ఉండే రంగులను చూసి ఆనందాన్ని ఆస్వాదించాలి అప్పుడే ఒత్తిడికి లోనవ్వకుండా మంచి జీవనాన్ని గడపగలుగుతాము.

### ఒత్తిడిని తగ్గించే అతి ముఖ్యమైన సులభతర పద్ధతులు

### కోపం నియంత్రణ

మనిషికి కోపం వచ్చినప్పుడు 90 క సెకెన్ల కాలం మాత్రమే ఉంటుంది. మన శరీరంలో దుఃఖం కోపం అన్ని క్షణికా వేశాలు మాత్రమే. ఆ సమయంలో ఎప్పుడు మనం ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం ఉత్తమం. అలా చేసినట్లయితే మనం సానుకూల వైఖరితో ఆలోచన చేయగలుగుతాము.

### జీవన శైలి లో మార్పు

మనిషికి నిద్ర అనేది ఏడు నుండి ఎనిమిది గంటలు అవసరం. ఎప్పుడైతే అర్ధరాత్రి సమయంలో నిద్రను దూరం చేసే పదార్థాలు అనగా కాఫీ టీ వంటి వి తీసుకుంటారో దాని వలన నిద్ర పట్టదు. నిద్ర లేకపోతే నాడీ వ్యవస్థ అలసటగా ఉ ండి సేద తీరదు. నిద్ర కు ఉపక్రమించే ముందు నిద్రలేచిన తర్వాత కూడా చరవాణికి గంట దూరంగా ఉండాలి. నిద్ర లేకపోతే నిత్యజీవనం లో పనులు చేసిన సమయంలో అలసటకు గురై సరైన రీతిలో ఏ పని చేయలేము. సులభతరంగా జీర్ణమయ్యే పదార్థాలు మాత్రమే భుజించాలి. అజీర్ణ సమస్య కూడా నిద్రను బాగా దూరం చేస్తుంది. మనిషికి సంపాదన కన్నా జీవన శైలి అతి ముఖ్యమైన అంశం.

### భావోద్వేగాల నియంత్రణ

భావోద్వేగాలు మన శత్రువులు కాదు. కోపం ఆనందం, బాధ, నిశ్శత్తుగా ఏడుపు, విపరీతమైన దుఃఖం అని మనలో భాగాలు. వీటిని అధిగమించి నడవాలి ఎవరిపైన అయినా కోపం వచ్చినప్పుడు వారికి మనకి ఉన్న సన్నిహిత సంబంధాన్ని తలుచుకోవాలి. అప్పుడు వారి పైన ఉన్న కోపాన్ని అధిగమించవచ్చు. ఇష్టం ఉన్న వ్యక్తిని కోల్పోయిన దూరమైన ఎక్కువగా వారి కోసం ఆలోచనలు చేయకుండా వారికి ఇష్టం అయినా మంచి పనిని మనం చేస్తూ కాలాన్ని గడపాలి. మన బాధను మన మనసులో ఉంచుకోకుండా బాగా సన్నిహితమైన ఇష్టమైన స్నేహితులతో బంధువులతో పంచుకోవాలి. మాట్లాడే సమయంలో మనలో ఉన్న భావోద్వేగాన్ని అదుపులో పెట్టుకొని ఇతరులతో నిదానంగా మంచిగా మాట్లాడాలి.

### సంగీతాన్ని మంద్ర స్థాయిలో వినడం

ప్రతి రోజు మనం నిత్య కృత్యాలలో సంగీతాన్ని వినడం అలవాటు చేసుకోవాలి అధిక శ్రమ ఒత్తిడిలో మనలో మనకు మానసికంగా చాలా ఘర్షణ లు ఏర్పడినప్పుడు సంగీతాన్ని వినడం వలన మన మనసు నాడి వ్యవస్థ ఉత్తేజం అవుతుంది. సంగీతం విన్న సమయంలో మన మెదడులో "కార్టిస్టాల్" (ఒత్తిడిని దూరం చేసే హార్మోన్) విడుదలై మన మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. సంగీతం వినడం వల్ల డాబా మైన్ రిలీజ్ అయ్యి ఆనందంగా ఉండే అనుభూతి మనకు కలుగుతుంది. బీపీ షుగర్ అదుపులో ఉండడం, సంగీతం వలన చురుకుగా ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతుంది రాత్రి నిద్ర పోయే ముందు 15 నిమిషాలు సంగీతం వినడం వలన మంచి సుఖవంతమైన నిద్ర పడుతుంది.

### మనకు ఇష్టమైన పనిని చేయడం వలన ఒత్తిడి ని దూరం చేయవచ్చును

తోట పని, పుస్తకాలు చదవడం, డ్రాయింగ్, చిత్రలేఖనం, పెయింటింగ్స్ చేయడం, వంట పని చేయడం ఆరుబయట ఆటలు ఆడడం, మొక్కలు పెంచడం ఇటువంటి మన మనసుకి నచ్చిన పనులు చేయడం వలన ఒత్తిడిని దూరం చేసుకుని ప్రశాంతంగా ఉండవచ్చును. ఇందులోని అధిక శాతం అలసిపోయి మంచిగా శారీరక శ్రమ కలిగి మానసిక ఉల్లాసం మనసుకి ఆనందము లభిస్తుంది.

రచన
ఏ బాల సౌజన్యకుమారి,
తెలుగు ఆచార్యులు, నంది అవార్డు గ్రహీత,
ఆధ్యాత్మికవేత్త, ప్రవచన కర్త.

# ఉగ్రవాదంపై ప్రపంచానికి భారత్ చెబుతున్న కఠిన సత్యం

(ప్రతాప్)

ప్రపంచం శాంతి, అభివృద్ధి, పరస్పర సహకారం గురించి ఎంతగా మాట్లాడుతున్నా, ఉగ్రవాదం విషయంలో ఒక అసౌకర్యకరమైన వాస్తవాన్ని ఇప్పటికీ అంగీకరించడానికి ఇష్టపడటం లేదు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూనే, దానికి ఆశ్రయం కల్పించే శక్తుల పట్ల వ్యూహాత్మక మౌనం పాటించడం అంతర్జాతీయ వ్యవస్థలో కొనసాగుతున్న పెద్ద వైరుధ్యం. ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై అమెరికాను భారత్ హెచ్చరించడం కేవలం దౌత్యపరమైన ప్రకటన కాదు; ప్రపంచ భద్రతకు సంబంధించిన ఒక ప్రాథమిక సూత్రాన్ని మరోసారి గుర్తుచేయడమే.

భారత్ ఎన్నో దశాబ్దాలుగా సరిహద్దు దాటి వచ్చే ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోంది. ఈ అనుభవం భారత్‌కు ఒక స్పష్టమైన అవగాహన కల్పించింది. ఉగ్రవాదాన్ని కేవలం భద్రతా సమస్యగా చూడడం సరిపోదు. అది దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఆయుధం. నిరపరాధ ప్రజల ప్రాణాలను బలితీసుకునే మానవత్వ వ్యతిరేక చర్య. అందుకే ఉగ్రవాద సంస్థలతో పాటు వాటికి మద్దతు అందించే వ్యవస్థలను కూడా సమానంగా బాధ్యులుగా చూడాలని భారత్ నిరంతరం వాదిస్తోంది.

ఇటీవలి సంవత్సరాల్లో భారత్-అమెరికా సంబంధాలు ఎన్నడూ లేని స్థాయిలో బలపడ్డాయి. రక్షణ, సాంకేతికత, వాణిజ్యం, ఇండో-పసిఫిక్ వ్యూహాలు, సరఫరా గొలుసు భద్రత వంటి అనేక రంగాల్లో రెండు దేశాలు భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాయి. అయితే ఈ సంబంధాల బలానికి మూలాధారం పరస్పర విశ్వాసమే. ఉగ్రవాదం వంటి కీలక అంశాల విషయంలో ఆ విశ్వాసానికి ఎలాంటి సందిగ్ధత తావు లేకూడదని భారత్ భావిస్తోంది.

చరిత్ర మనకు ఒక కీలకమైన పాఠాన్ని నేర్పింది. రాజకీయ లేదా వ్యూహాత్మక ప్రయోజనాల కోసం కొన్ని తీవ్రవాద శక్తులను సహించడం, మరికొన్నింటిని ఖండించడం చివరికి ప్రపంచానికే నష్టం చేసింది. ఒక ప్రాంతంలో పెరిగిన తీవ్రవాదం తర్వాత అంతర్జాతీయ భద్రతకు ముప్పుగా మారిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి. అందుకే "మంచి ఉగ్రవాదం - చెడు ఉగ్రవాదం" అనే విభజనలో ఉన్న ప్రమాదాన్ని భారత్ పదేపదే



ప్రస్తావిస్తోంది.

నేటి ఉగ్రవాదం పాత రూపంలో లేదు. అది సరిహద్దులను దాటి డిజిటల్ వేదికల ద్వారా వ్యాపిస్తోంది. సోషల్ మీడియా, క్రిప్టో కరెన్సీలు, అంతర్జాతీయ ఆర్థిక నెట్‌వర్క్‌లు, సైబర్ వేదికలు కొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో దాడులు జరిగిన తర్వాత స్పందించడం సరిపోదు. ముందస్తు నిఘా, ఆర్థిక వనరుల నియంత్రణ, అంతర్జాతీయ సమాచార భాగస్వామ్యం, సమన్వయ దౌత్య చర్యలు మరింత బలోపేతం కావాలి.

ప్రపంచ శాంతి పట్ల నిజమైన నిబద్ధత ఉంటే ఉగ్రవాదంపై వైఖరిలో కూడా అదే స్పష్టత కనిపించాలి. దేశాల మధ్య అనుబంధాలు మారవచ్చు. వ్యూహాత్మక అవసరాలు మారవచ్చు. కానీ ఉగ్రవాదానికి సంబంధించిన మౌలిక సూత్రాలు మారకూడదు. ఎందుకంటే ఉగ్రవాదానికి ఇచ్చే ప్రతి మినహాయింపు, రేపటి సంక్షోభానికి నేటి ఆహ్వానం వంటిదే.

భారత్ చెబుతున్న సందేశం సరళమైనదే అయినా అత్యంత ముఖ్యమైనది. ఉగ్రవాదం విషయంలో రాజీ లేదు. మౌనం లేదు. ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదు. ప్రపంచం మొత్తం ఒకే ప్రమాణంతో వ్యవహరించినప్పుడే శాంతి సుస్థిరమవుతుంది. లేకపోతే ఉగ్రవాదం అణచివేయబడినట్లు కనిపించినా, అది మరో రూపంలో మళ్లీ తలెత్తుతూనే ఉంటుంది. ఇదే నేటి ప్రపంచం ముందు ఉన్న అసలు సవాలు.

# గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా ఏపీ

మొదటి పేజీ తరువాయి...

పాలనను ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థాయి నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థాయికి తీసుకెళ్లామని స్పష్టం చేశారు. సాంకేతికతతో కూడిన వేగవంతమైన అనుమతులు, డేటా సెంటర్లు, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా రంగాల్లో ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఓడరేవులు, ఫిషింగ్ హార్బర్లు , కనెక్టివిటీ కారిడార్ల ద్వారా రాష్ట్ర సుదీర్ఘ తీరప్రాంతాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, అమరావతిని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తూ క్వాంటమ్ వ్యాలీ ని నెలకొల్పుతామని, రియల్ టైమ్ గవర్నెన్స్‌కు ఏఐ ని జోడిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు, పోలవరం ప్రాజెక్టుకు సవరించిన రూ. 36,436.96 కోట్ల నిధులకు కేంద్రం ఆమోదం తెలపడాన్ని గుర్తుచేశారు. దక్షిణ భారతదేశంలో నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో పాటు గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదీ వ్యవస్థలను అనుసంధానించడమే తన ఆకాంక్ష అని పునరుద్ఘాటించారు. స్పీడ్, స్కేల్, స్టెబిలిటీ, సిన్సియారిటీ అనే నాలుగు సూత్రాలతో ముందుకెళ్తున్న ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి నవంబర్ 12--13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రధాన సీఐఐ గ్లోబల్ సదస్సుకు రావాలని ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ సీఎం చంద్రబాబు విజన్, సంస్కరణల అజెండాపై ప్రశంసల జల్లు కురిపించారు. సైన్స్, టెక్నాలజీ, మ్యాథమెటిక్స్‌లలో ఆంధ్రప్రదేశ్ ప్రతిభావంతులు ప్రపంచవ్యాప్తంగా తమ ముద్ర వేశారని కొనియాడారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ డిజిటల్ గవర్నెన్స్, సాంకేతికత మరియు ఆవిష్కరణల్లో దూసుకెళ్తోందని, రాష్ట్రం పెంపొందించే నమ్మకం భాగస్వామ్యాలను నిర్మించి, చివరికి సమృద్ధిని తెస్తుందన్నారు. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల కోసం అన్వేషించిన భారత్, నేడు ప్రపంచానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్ గా మారిందని స్పష్టం చేసిన కేంద్రమంత్రి, ఏపీ ఆర్థిక పురోగతికి, ఎగుమతులు, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. విశాఖపట్నం వేదికగా నవంబర్ 12--13 తేదీల్లో నవిగేటింగ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ థాట్ లీడర్‌షిప్ అనే ప్రధాన కాన్సెప్ట్‌తో 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ వైభవంగా జరగనుంది. కాగా, అక్టోబర్ 7న విశాఖలో నిర్వహించిన రీజినల్ కాన్ఫరెన్స్‌లోనే రూ. 37,261.43 కోట్ల విలువైన 29 ఎంఓయూలు కుదిరాయని, వీటి ద్వారా 92,247 మందికి ఉద్యోగాలు రానున్నాయని వెల్లడైంది. ఈ భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ వేగంగా ప్రపంచ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని స్పష్టమవుతోంది.

# డాక్టర్ జి. రాజేశ్వర రావుకు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ మెమోరియల్ నేషనల్ అవార్డు

**హైదరాబాద్, అక్టోబర్ 8, జయ జయహే**

మానసిక శాస్త్ర రంగంలో పాతికేళ్లకు పైగా విశేష సేవలందిస్తూ, యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఆత్మహత్యల నివారణ, విద్య, పరిశోధన, రచనా రంగాల్లో సేవలందిస్తున్న సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ జి. రాజేశ్వర రావుకు ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ మెమోరియల్ నేషనల్ అవార్డు లభించింది. తెలంగాణ సైకాలజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మానసిక ఆరోగ్య వారోత్సవాల కార్యక్రమంలో ఈ జాతీయ పురస్కారాన్ని డాక్టర్ జి. రాజేశ్వర రావుకు ప్రదానం చేశారు. మానసిక శాస్త్ర రంగానికి ఆయన అందిస్తున్న దీర్ఘకాలిక సేవలు, విద్యార్థులు, యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ముఖ్యంగా యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, పరీక్షల భయం, వైఫల్య భయం, భావోద్వేగ సమస్యలు, ఒంటరితనం వంటి అంశాలపై డాక్టర్ రాజేశ్వర రావు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా ఆత్మహత్యల నివారణపై అనేక సదస్సుల్లో పాల్గొంటూ, సమస్యలను దాచుకోకుండా అవసరమైన సమయంలో మానసిక సహాయం పొందాలని యువతకు సూచిస్తున్నారు.మానసిక శాస్త్రాన్ని కేవలం ఒక విద్యా విభాగంగా కాకుండా మనిషి ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన, సంబంధాలను అర్థం




చేసుకునే శాస్త్రంగా ఆయన అభివర్ణిస్తున్నారు. మానసిక శాస్త్రంలోని క్లిష్టమైన అంశాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వివరిస్తూ, మానవ సంబంధాలు, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, ఒత్తిడి, యువత సమస్యలు, మానసిక ఆరోగ్యం తదితర అంశాలపై నిరంతరం రచనలు చేస్తున్నారు.ప్రస్తుతం డాక్టర్ జి. రాజేశ్వర రావు ఆంధ్ర విశ్వవిద్యాలయం మానసిక శాస్త్ర విభాగంలో ఫ్యాకల్టీగా సేవలందిస్తున్నారు. విద్యార్థులకు బోధనతో పాటు శాస్త్రీయ దృక్పథం, పరిశీలనా సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, మానవీయ విలువలను పెంపొం దించేందుకు కృషి చేస్తున్నారు. విద్యారంగంలోనూ మూడు దశాబ్దాల అనుభవం కలిగిన ఆయన ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, విలువలు, ఉపాధి సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.మానసిక శాస్త్రంలో రెండు పీహెచ్‌డీలు సాధించిన డాక్టర్ రాజేశ్వర రావు బోధన, పరిశోధన, రచన, సామాజిక అవగాహన కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ సేవలందిస్తున్నారు. వివిధ జాతీయ స్థాయి సంస్థలు, వేదికల ద్వారా మానసిక శాస్త్రంపై తన విషయ పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నారు.

డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ మెమోరియల్ నేషనల్ అవార్డు తనకు లభించడం గౌరవంతో పాటు మరింత బాధ్యతను పెంచిందని డాక్టర్ జి. రాజేశ్వర రావు పేర్కొన్నారు. మానసిక శాస్త్రం మనిషిని తీర్పు చెప్పడానికి కాకుండా అర్థం చేసుకోవడానికి, బలహీనతలను ఎత్తిచూపడానికి కాకుండా వ్యక్తిలోని బలాన్ని గుర్తించడానికి ఉపయోగపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. యువత మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల నివారణ, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో డాక్టర్ జి. రాజేశ్వర రావు చేస్తున్న సేవలకు ఈ జాతీయ పురస్కారం గుర్తింపుగా నిలిచింది.



# అనకాపల్లిలో మెగా ఆరోగ్య శిబిరం

**523 మందికి వైద్య సేవలు..**

**15 విభాగాల నిపుణులతో చికిత్సలు**

**అనకాపల్లి, అక్టోబర్ 8, జయ జయహే :**

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని అనకాపల్లి జిల్లాలో మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద ఉన్న అత్యవసర చికిత్సా విభాగంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ విజయ కృష్ణన్ ప్రారంభించారు.వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖతో పాటు శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత కూడా అని అన్నారు. వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, సేవా భావనపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అచ్చుతకుమారి మాట్లాడుతూ.. ఒకే చోట, ఒకే పర్యటనలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య నిపుణుల సేవలు, వైద్య పరీక్షలు, చికిత్సలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం శిబిరం ప్రధాన ఉద్దేశమని వివరించారు. శిబిరంలో మొత్తం 523 మంది రోగులు వైద్య సేవలను వినియోగించుకున్నారు. చర్మ వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండాలు, ఎముకలు, కీళ్ల సమస్యలు తదితర 15 విభాగాలకు చెందిన వైద్య నిపుణులు రోగులను పరీక్షించి అవసరమైన చికిత్సలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి సుమారు 9 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జె. ప్రశాంతి, డీసీహెచ్ఎస్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి, ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్, కార్యక్రమ అధికారులు డాక్టర్ ఎస్తేర్ రాణి, డాక్టర్ వెంకటేశ్, డాక్టర్ వెంకట్, డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి వరహాల దొర, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# టెక్కలి సమగ్ర అభివృద్ధి దిశగా శంకుస్థాపనలు

**రూ 3.45 కోట్ల తో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు**

**టెక్కలి అక్టోబర్ 8 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా లోని టెక్కలి రెండో జిల్లాగా అభివృద్ధి దిశగా నడుపుతూ పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు 3.45 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లు నిర్వహించారు. పట్టణ కేంద్రంలో మహిళలు బాలికల రక్షణ కోసం రూ 60 లక్షల తో సఖి వన్ స్టాప్ కేంద్రాన్ని శంకుస్థాపన చేశారు. భూగర్భ జలాల పునరుద్ధరణ, జిల్లా ఆసుపత్రి రహదారికి 85 లక్షలతో నిర్మాణాలు, కోటి రూపాయలతో అంగన్వాడీ భవనం, కోటి రూపాయలతో వంశధార డివిజన్ కార్యాలయం భవనం నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. వైకాపా పాలనలో ప్రభుత్వం ప్రజల మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు, రెవెన్యూ వ్యవస్థ, ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం తో వ్యవస్థ అస్తవ్యవస్థమైందని అన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టెక్కలి కేంద్రంలో ప్రతి వీధులు, కూడళ్లు, రహదారులు, స్థానికుల మంచినీటి సౌకర్యాలు కల్పించి సమగ్ర ప్రజా అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో క్షేత్రస్థాయి పనులు, త్వరగా జరుగుతున్నాయని, ప్రజా అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కింజరాపు అచ్చం నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తెదేపా సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# రాళ్లపల్లి సేవలు చిరస్మరణీయం

**మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఘన నివాళి**

**కూర్మన్నపాలెం, అక్టోబర్ 8, జయ జయహే**

విశాఖ ఉక్కు కర్మాగారం విశ్రాంతి డిప్యూటీ మేనేజర్, కార్మిక నాయకుడు, సామాజిక కార్యకర్త రాళ్లపల్లి భీమ్ ప్రసాద్ సేవలు చిరస్మరణీయమని గాజువాక మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య అన్నారు. కూర్మన్నపాలెం మాతృశ్రీనగర్‌లో ఇటీవల మృతిచెందిన రాళ్లపల్లి భీమ్ ప్రసాద్ పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి చింతలపూడి వెంకట్రామయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భీమ్ ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ.. భీమ్ ప్రసాద్ కార్మిక నాయకుడిగా, ఉక్కు అధికారిగా, సామాజిక కార్యకర్తగా విశేష సేవలందించారని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మాతృశ్రీనగర్ అభివృద్ధికి తనవంతు సహకారం అందించారని గుర్తుచేశారు. భీమ్ ప్రసాద్ మృతి కార్మిక వర్గానికి, మాతృశ్రీనగర్ ప్రజలకు తీరని లోటని అన్నారు. సమాజ సేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, కార్మికుల పట్ల ఆయన చూపిన చొరవ ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొండా జగన్, రాష్ట్ర కనీస వేతనాల మండలి డైరెక్టర్ విళ్ల రామ్మోహన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి సూర్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు గంధం వెంకట్రావు, భారతీయ జనతా పార్టీ నాయకులు దామా సుబ్బారావు, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర టీఎన్‌టీయూసీ నాయకులు లెనిన్ బాబు, ఉక్కు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, మాతృశ్రీనగర్ సభ్యులు తదితరులు పాల్గొని భీమ్ ప్రసాద్‌కు ఘన నివాళులర్పించారు.

# ఎవరికి ఏ సీటు..?

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహిస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారై, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలోకి ఎంట్రీ ఇచ్చి మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

**మేయర్ సీట్ల పంపకంపై కూటమి ఫోకస్**

స్థానిక ఎన్నికల్లో సీట్ల పంపకంపై దృష్టి పెట్టిన కూటమి పార్టీలు.. ముందు కీలకమైన మేయర్ స్థానాల పంపకంపైనే ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. ఏపీలో 10 కీలక మేయర్ స్థానాల్లో ఏ పార్టీ పోటీలో ఉంటుందనే చర్చ జరుగుతోంది. విశాఖ, రాజమండ్రి మేయర్ స్థానాలపై బీజేపీ ఫోకస్ చేసిందని.. ఈ రెండు స్థానాలు కోరుతోందని వార్తలు వినిపిస్తున్నాయి.

**కాకినాడ, మచిలీపట్నంపై జనసేన కన్ను**

ఇక కాకినాడ, మచిలీపట్నం మేయర్ స్థానాలను జనసేన ఆశిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఏలూరు, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, గుంటూరు సహా ఇతర కార్పొరేషన్లలో టీడీపీ బరిలో ఉండే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇక తిరుపతి మేయర్ స్థానం కోసం ఏ పార్టీ రేసులో నిలుస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

**వైసీపీ రంగంలోకి..**

మరోవైపు వైసీపీ కూడా మేయర్ స్థానాలపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా నెల్లూరు నుంచి ఆనం విజయ్ కుమార్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఒకవేళ రిజర్వేషన్ మారితే అభ్యర్థిని మార్చాలని నిర్ణయించింది. నెల్లూరులో టీడీపీ నుంచి రూప్ కుమార్ యాదవ్‌తో పాటు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కుమార్తె సాయి వైష్ణవి కూడా మేయర్ సీటు కోసం పోటీ పడుతున్నట్టు ప్రచారం సాగుతోంది. దీంతో నోటిఫికేషన్ రాకముందే నెల్లూరు మేయర్ సీటు కోసం పోటీ రసవత్తరంగా మారినట్టు కనిపిస్తోంది.

**రిజర్వేషన్లు ఖరారైతేనే**

ఏపీలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారైన వెంటనే ముందుగా మేయర్ సీట్లపైనే స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. కూటమి పార్టీ ఇప్పటికే దీనిపై ఓ అవగాహనకు వచ్చినా.. రిజర్వేషన్ల కోసమే ఎదురుచూస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది.

# కలిగొట్ల వంతెన పనులు పూర్తికి చర్యలు



**అనకాపల్లి ఆర్డీవో వై. శ్రీనివాసరావు**

**దేవరాపల్లి, అక్టోబర్ 8, జయ జయహే**

మండలంలోని కలిగొట్ల గ్రామ సమీపంలో శారదా నదిపై నిర్మించిన వంతెన పనులను అనకాపల్లి ఆర్డీవో వై. శ్రీనివాసరావు పరిశీలించారు. 2017- 18 సంవత్సరంలో నిర్మించిన కలిగొట్ల-వేచలం గ్రామం మధ్య శారద నదిపై నిర్మించిన బ్రిడ్జికి ఇరువైపుల రహదారి అప్రోచ్ పూర్తి కాకపోవడంతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ బ్రిడ్జి అప్రోచ్ పూర్తి చేయాలని ప్రయత్నం చేయడంతో దేవరాపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ కె. అప్పారావు,, మండల సర్వేయర్ బి జగదీష్ తో కలిసి గురువారం బ్రిడ్జి అప్రోచ్ పనులను పరిశీలించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రైతులకు పరిహారం చెల్లించే విషయమే స్థానిక రైతులతో మాట్లాడారు. త్వరలోనే రైతులకు పరిహారం చెల్లించి వంతెన నిర్మాణం పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్డిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన వెంట కలిగొట్ల వీఆర్వో, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లు పూర్తి చేయాలి





**దేవరాపల్లి, అక్టోబర్ 8, జయ జయహే**

: జిల్లాలో మొదటి, రెండొ విడత పల్లె పండగలో పనులు చేసిన కాంట్రాక్టర్లుకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయడం లేదని, కూటమి నాయకులు అట్టహాసంగా మూడో విడత పల్లె పండగ కింద శంకుస్థాపనలతో సరి పెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న విమర్శించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి విడతలో కోట్లాది రూపాయలు బిల్లులు చెల్లించక పోవడంతో అనేక ప్రాంతాల్లో రోడ్లు అసం పూర్తిగా ఉండిపోయాయని తెలిపారు. మరలా రెండవ విడత పల్లె పండుగలో చేసిన కొద్ది మేరకు పనులకు కూడా జిల్లా వ్యాప్తంగా 126 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మూడవ విడత పల్లె పండగలో రాష్ట్రంలో 11వేల 6 కోట్లుతో పనులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నిజానికి కేంద్ర ప్రభుత్వ నుంచి 90 శాతం నిధులు ఇచ్చి 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాతో పనులు చేసినప్పుడు ఇప్పటి వరకు బిల్లు చేయలేని నిస్సాయిత స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. నేడు మరలా మూడవ విడత పల్లె పండగలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాతో ఎలా బిల్లులు చెల్లించగలదని ప్రశ్నించారు. ఇది ఇలా ఉంటే విబిజి రాంజి పథకం మార్పు చేసిన తరువాత ఉపాధి పని చేసిన కూలిలకే జిల్లాలోని 110 కోట్లు బకాయిలు చెల్లించవలసి ఉందన్నారు. ప్రభుత్వ చేసిన ఇచ్చిన హామీల పనులకు సంబంధం లేదన్నారు. కాంట్రాక్టర్లు బిల్లులు సక్రమంగా చేయక ఎక్కడ పనులు అక్కడ అసంపూర్తిగా నిలిచి పోయాయని ఇంతక మించిన సిగ్గు మాలిన పని మరొకటి లేదన్నారు. తక్షణమే అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలని పనులు చేసిన గుత్తెదార్లుకు బిల్లులు చెల్లించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# నేడు 10 గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం

**ఇన్చార్జి ఏఈ రొంగలి సన్యాసినాయుడు**

**దేవరాపల్లి,అక్టోబర్ 8, జయ జయహే**

దేవరాపల్లి మండలంలోని తారువ సబ్ స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్స్ నిమిత్తం శుక్రవారం (నేడు ) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని దేవరాపల్లి విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ రొంగలి సన్యాసినాయుడు గురువారం విలేకరులకు తెలిపారు.




మండలంలోని తారువ, పెదనందిపల్లి, మారేపల్లి, మామిడిపల్లి, తిమిరాం, వాకపల్లి, వెంకట్రాజపురం, తెనుగుపూడి, గరిసింగి, చిన గంగవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని సందర్భంగా ఆయన కోరారు.

For a pure tomorrow.. జయహే

# మాడుగుల బీసీ హాస్టల్‌ను కొనసాగించాలి

## ఎత్తి వేస్తే సహించేది లేదు

## హెచ్చరిస్తున్న మాడుగుల ప్రజలు

**మాడుగుల అక్టోబర్ 8 జయ జయహే**



మాడుగుల కేంద్రం నుండి ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయం వేరే ప్రాంతానికి తరలించి మాడుగుల ప్రాధాన్యతను తగ్గిస్తున్న తరుణంలో తాజాగా సుమారు 52 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతి గృహాన్ని కూడా ఎత్తివేయులని అధికారులు భావిస్తుండడం పట్ల మాడుగుల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. యథావిధిగా హాస్టల్లో కొనసాగించాలని కోరుతున్నారు. కేవలం వార్డెన్ నిర్లక్ష్యం అక్రమాలపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ వసతి గృహం అర్ధ శతాబ్దానికి పైగా వేలాది మంది పేద, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం కల్పిస్తూ వారి ఉన్నత చదువులకు నిలయంగా నిలిచిందనీ, ఇక్కడ పనిచేస్తున్న వార్డెన్ కొత్తగా చేరేందుకు వచ్చిన విద్యార్థులను చేర్చుకోకుండా వెనక్కి పంపివేస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనీ జనసేన బిజెపి నాయకులు రొబ్బా మహేష్,మండల సతీష్ తదితరులు మండిపడుతున్నారు. అంతేకాకుండా, ఆయన మరొక హాస్టల్‌కు కూడా ఇన్‌ఛార్జిగా ఉంటూ, తన వ్యక్తిగత సౌకర్యం కోసం గతంలో ఉన్న విద్యార్థులను 'అప్పలరాజుపురం' వసతి గృహానికి అక్రమంగా తరలించారన్నారు. కొత్త విద్యార్థులను చేర్చుకోకుండా తిరస్కరించడం వల్ల వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందనే నెపంతో, అధికారులు దీనిని మూసివేసేందుకు పన్నాగం పన్నుతున్నారన్నారు.

**ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆవేదన:**

ప్రస్తుతం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 43 మంది విద్యార్థులు ఈ హాస్టల్‌పైనే ఆధారపడి ఉన్నారనీ,ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హాస్టల్ మూసివేస్తే ఈ పేద పిల్లల చదువు ఆగిపోయే ప్రమాదం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పేద విద్యార్థుల విద్యను, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలనీ కోరుతున్నారు. మాడుగుల బీసీ హాస్టల్‌ను మూసివేయకుండా యథావిధిగా కొనసాగించాలనీ,విధుల్లో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తూ, హాస్టల్ మూసివేతకు కారణమైన వార్డెన్‌పై సమగ్ర విచారణ జరిపి కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. అలాగేనూతన ప్రవేశాలు తక్షణమే చేపట్టి విద్యార్థుల సంఖ్యను పునరుద్ధరించాలనీ,పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడటానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు కూడా ఇక్కడే హాస్టల్ కొనసాగించాలని కోరుతున్నారన్నారు.



# పొంగలిపాకలో పోషణ మాసోత్సవం

**మాడుగుల, అక్టోబరు 8,జయ,జయ హే**

పొంగలిపాక అంగన్వాడి సెంటర్లో గురువారం పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఐదు ఏళ్ల లోపు బిడ్డ తల్లులు, సచివాలయ సిబ్బంది సెక్రటరీ ప్రసాద్ వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెటర్నరీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే ఎక్స్ సర్పంచ్ నాయన సత్యనారాయణ, జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉండూరు దేముడు, అంగన్వాడి కార్యకర్త ఉండూరు వరలక్ష్మి, ఆయా వెంకటలక్ష్మి, ఏఎన్ఎం మంగ తల్లి, ఆశ తులసి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగాలంటే ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ద్వారా మాత్రమే సాధ్యపడుతుందన్నారు. మోడీ 25 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో అందరూ భాగస్వాములై నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు.

# ప్రారంభమైన ఎన్నికల హడావిడి

**మాడుగుల అక్టోబర్ 8 జయ జయహే**



త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. దీనిలో భాగంగా గురువారం బ్యాలెట్ బాక్సులు సుబ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ ప్రారంభించారు. దీంతో మండల పరిషత్ కార్యాలయంలో బ్యాలెట్ బాక్సులు శుభ్రం చేసి కార్యక్రమాన్ని ఎండిఓ కే అప్పారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## చంద్రబాబు నాయకత్వంపై

# ప్రజల్లో అత్యంత విశ్వాసం

**గుంటూరు, అక్టోబర్ 8, జయ జయహే**



ప్రజాసేవలో నిబద్ధత, అభివృద్ధిలో దూరదృష్టి, పాలనలో పారదర్శకతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతీకగా నిలుస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని విమర్శలు, దుష్ప్రచారాలు చేసినా ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయలేరని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగల నాయకత్వానికే ప్రజలు మద్దతు ఇస్తున్నారని లక్ష్మయ్య తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్‌కు ప్రత్యామ్నాయం ఏమిటని ప్రశ్నించిన సందర్భంలో.. ఆయనకు ప్రత్యామ్నాయం చంద్రబాబే అనే భావన వ్యక్తమవుతోందంటూ బీజేపీ నేత, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలను లక్ష్మయ్య ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు చంద్రబాబు నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అన్నారు. విజన్ ఉన్న నాయకుడిని విమర్శించవచ్చు.. కానీ భర్తీ చేయలేరు అని లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేయవచ్చని, అయితే ప్రజల మనసుల్లో ఉన్న విశ్వాసాన్ని ఎవరూ చెరపలేరని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడి అనుభవం, ఆలోచనా విధానం, పరిపాలనా సామర్థ్యం రాష్ట్రానికి అపూర్వమైన సంపద అని లక్ష్మయ్య అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు.



## చంద్రయ్యపేటలో

# సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**దేవరాపల్లి, అక్టోబర్ 8, జయ జయహే**

మండలంలోని కాశీపురం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి చొరవతో పల్లె పండగ 3.ా లో రూ. 30 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ పనుల్లో భాగంగా చంద్రయ్యపేట వెళ్లే సిసి రోడ్డు నుండి కొట్టాన నూకరాజు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి , మాజీ మండల పార్టీ అధ్యక్షులు, రావికమతం మండల టిడిపి పార్టీ పరిశీలకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ , గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిరెడ్డి అక్కుతాత , ఆదిరెడ్డి వెంకటరావు , కొట్టాన నూకరాజు,, నీటి సంఘం డైరెక్టర్ బండారు శ్రీరామ్మూర్తి , రోంగలి మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో బి. అనంత ఉమాదేవి, గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సోలార్ విద్యుత్ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు

**చోడవరం అక్టోబర్ 8 జయ జయహే**

ప్రజలు సోలార్ విద్యుత్ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు సూచించారు.ప్రధాన మంత్రి సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సోలార్ విద్యుత్ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సోలార్ ఎనర్జీ వినియోగం, అందుబాటులో ఉన్న పథకాలు, వాటి ప్రయోజనాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ ఎస్.ఈ ప్రసాద్, డీఈ బి.వి. వెంకటరమణ, ఏడిఈ యు. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా శ్రీ సూర్య కిరణ్ సోలార్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ పథకాల ఎగ్జిబిషన్ స్టాల్‌ను ఎమ్మెల్యే రాజు పరిశీలించారు. సోలార్ ప్యానెల్స్, విద్యుత్ ఉత్పత్తి విధానం, వినియోగదారులకు అందుబాటులో ఉన్న పథకాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.



# రైతు సంక్షేమానికి మరో ముందడుగు

**చోడవరం అక్టోబర్ 8 జయ జయహే**

చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు చేతులమీదుగా రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలు, అవసరాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## తొమ్మిదో రోజు ధర్నాకు మాజీ కార్పొరేటర్ జి.వి. రవిరాజు సంఘీభావం

**విశాఖపట్నం, అక్టోబర్ 8, జయ జయహే**

జీవీఎంసీ పరిధిలో వివిధ అభివృద్ధి, పారిశుధ్య, ప్రజా అవసరాలకు సంబంధించిన పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ కార్పొరేటర్ జి.వి. రవిరాజు డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం కాంట్రాక్టర్లు చేపట్టిన తొమ్మిదో రోజు ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ.. జీవీఎంసీ పరిధిలో ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి, పారిశుధ్య పనులను కాంట్రాక్టర్లు పూర్తి చేసి సేవలందించారని అన్నారు. పనులు పూర్తయి చాలాకాలం గడుస్తున్నప్పటికీ వారికి రావాల్సిన బిల్లులు చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా అవసరాల కోసం పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు వారి బిల్లులు చెల్లించడం అధికారుల బాధ్యత అని రవిరాజు పేర్కొన్నారు. బిల్లుల కోసం రోజుల తరబడి ధర్నాలు, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. కాంట్రాక్టర్ల సమస్యను ప్రభుత్వం, జీవీఎంసీ అధికారులు సానుకూల దృక్పథంతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఎటువంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని రవిరాజు విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టర్ల న్యాయమైన డిమాండ్లకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పనులు పూర్తి చేసి ప్రజలకు సేవలందించిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. వారి సమస్యను ఇకనైనా తక్షణమే పరిష్కరించి, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి" అని రవిరాజు అన్నారు.కాంట్రాక్టర్ల సమస్యకు ప్రభుత్వం వెంటనే స్పందించి, బకాయి బిల్లుల చెల్లింపునకు స్పష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ధర్నా తొమ్మిదో రోజుకు చేరినా సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.



# గిరిజన పంచాయతీలో సి.సి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

**దేవరాపల్లి, అక్టోబర్ 8, జయ జయహే :**

పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలపూడి గిరిజన పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు . మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ప్రత్యేక చొరవ, సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని కూటమి నాయకులు తెలిపారు .ఈ నిధులతో చింతలపూడి పంచాయతీ పరిధిలోని సమ్మెద, బల్లిపురం, కోరాడ, చింతలపూడి గిరిజన గ్రామాల్లో సి.సి.రోడ్ల నిర్మించనున్నారు.ఈ కార్యక్రమంలో సాహు శ్రీనివాసరావు, దాసు రమణ, శెట్టి అప్పలకొండ, కొమ్ము శివ, తామర్ల బుచ్చిబాబు, జంపా కృష్ణ, కొమ్ము దేవుడు, దొమ్మంగి చంద్రమౌళి, దాయిరి శ్రీను, సాహో గంగులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా రొంగలి జగన్నాధం

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : రొంగలి

**విశాఖపట్నం, అక్టోబర్ 8, జయ జయహే**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా (సీఈసీ) రొంగలి జగన్నాధం నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తనకు ఈ బాధ్యతలు అప్పగించడంపై రొంగలి జగన్నాధం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమించిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త కురసాల కన్నబాబుకు, విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రొంగలి జగన్నాధం తెలిపారు. పార్టీ నాయకులు, గ్రామ, వార్డు స్థాయి నాయకుల మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు చర్యలు చేపడతానన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని రొంగలి జగన్నాధం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# సహకార షుగర్ ఫ్యాక్టరీలను కాపాడాలి

### ఈ నెల 10న అనకాపల్లి లో రౌండ్ టేబుల్ సమావేశం ....

### తుమ్మపాల - గోవాడ - ఏటికొప్పాక - తాండవ షుగర్ ఫ్యాక్టరీలను పరిరక్షించాలి!

**చోడవరం : అక్టోబర్ 08, జయ జయహే**



రైతులు, కార్మికులు, శ్రమజీవులచెమటతో నిర్మితమైన సహకార షుగర్ ఫ్యాక్టరీలు నేడు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయిని, ఫ్యాక్టరీలు మూతపడటంతో చెరకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఏ.పి. చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సిపిఐ నాయకుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు) అన్నారు. ఈనెల 10న అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ గురువారం గోవాడ ఫ్యాక్టరీ కార్మికులు,కర్షకులు, ఉద్యోగులకు కరపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేచలపు వెంకటరమణ మాట్లాడుతూ గోవాడ సుగర్స్ లో పాత బకాయిలు, కార్మికులకు వేతనాలు, ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఫ్యాక్టరీలను లిక్విడేషన్ పేరుతో మూసివేయడమే కాకుండా, ప్రభుత్వమే బాధ్యత తీసుకొని తిరిగి నడిపించే విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ డిమాండ్ చేస్తోందని తెలిపారు.రాష్ట్ర హోమ్ మంత్రి, స్పీకర్, ఎంపీ, ఎమ్మెల్యేలు పరిశ్రమల అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పడం మానుకొని, ఇప్పటికే ఉన్న సహకార షుగర్ ఫ్యాక్టరీలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్త పరిశ్రమల పేరుతో ప్రచారం చేయడం కంటే, మూతపడిన ఫ్యాక్టరీలను పునరుద్ధరించి రైతులు, కార్మికులు, ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. తుమ్మపాల, గోవాడ, ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వమే నిర్వహించాలనీ, రైతులకు చెల్లించాల్సిన చెరకు బకాయిలను తక్షణమే చెల్లించాలనీ,కార్మికులు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు, రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లించాలనీ డిమాండ్ చేస్తున్నారు. అలాగే కర్మాగారాల లిక్విడేషన్ ప్రక్రియను నిలిపివేయాలనీ,ఫ్యాక్టరీల పునరుద్ధరణకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలనీ,రైతులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలతో చర్చించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలనీ, స్థానిక రైతులకు చెరకు సాగు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధర కల్పించాలనీ,లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్న జీ ఓ ఎంఎస్-250ను తక్షణమే ఉపసంహరించుకోవాలనీ,పరిశ్రమల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు నిలిపివేసి, ఉన్న షుగర్ ఫ్యాక్టరీల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలనీ డిమాండ్ చేస్తూ..ఈ నెల 10న సిపిఐ అనకాపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో కొడుగంటి గోవిందరావు భవన్, అనకాపల్లి లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారన్నారు. కాబట్టి తుమ్మపాల, గోవాడ, ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీల భవిష్యత్తు, రైతులు- కార్మికుల సమస్యలు, ప్రభుత్వ బాధ్యతపై చర్చించేందుకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, మేధావులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరుతున్నారు.



## కర్ణాటక మంత్రి చలువరాయస్వామికి కాంగ్రెస్ నేతల ఘనస్వాగతం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 08, జయ జయహే**

శ్రీకాళహస్తి: తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి చలువరాయస్వామికి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి గోపి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షుడు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ సేవలకు సహకరిస్తా

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 08, జయ జయహే**

శ్రీకాళహస్తి: జనసేన పార్టీ నాయకులు మిడ్డెల హరి, సత్రవాడ ప్రవీణ్ ప్రముఖ క్రిమినల్ న్యాయవాది సాయిరాం విప్పరపల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదిగా ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు.జనసేన పార్టీ డా. బి.ఆర్. అంబేద్కర్ లీగల్ సెల్‌కు అవసరమైన న్యాయ సేవలు, న్యాయపరమైన మార్గదర్శకత్వం అందించాలని వారు సాయిరాం విప్పరపల్లిని కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఆయన లీగల్ సెల్ ద్వారా అవసరమైన న్యాయ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



## శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.72 లక్షల ఆరోగ్యశ్రీ నిధుల గోల్‌మాల్

### స్పెషల్ ఆడిట్‌లో అక్రమాలు నిర్ధారణ రూ.22 లక్షలు రికవరీ: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 08, జయ జయహే**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ నిధుల దుర్వినియోగంపై విజయవాడకు చెందిన స్పెషల్ ఆడిట్ కమిటీ సమగ్ర విచారణ పూర్తి చేసి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేసిందని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు.

గత ఆగస్టు 28న ఆసుపత్రికి వచ్చిన స్పెషల్ ఆడిట్ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించి, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి అవకతవకలను గుర్తించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన లక్ష్మీ ప్రసన్న సుమారు రూ.72 లక్షల ఆరోగ్యశ్రీ నిధులను దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.దుర్వినియోగమైన మొత్తంలో ఇప్పటికే రూ.22 లక్షలను సదరు ఉద్యోగి నుంచి రికవరీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మిగిలిన రూ.50 లక్షల రికవరీకి సంబంధించి శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక వ్యవహారాలకు ఆసుపత్రిలోని వైద్యులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజానిజాలను తెలుసుకోకుండా వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యంపై అసత్య వార్తలు ప్రచురించే వారిపై చట్టపరమైన చర్యలు, పరువు నష్టం దావా వేసేందుకు వైద్యులు సిద్ధమవుతున్నారని తెలిపారు.ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన వారిపై విచారణ ఆధారంగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ గ్రీన్ ఫీల్డ్ క్యాప్టీవ్ పోర్ట్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

**నక్కపల్లి (జయ జయహే)**

నక్కపల్లి మండలం,డి ఎల్ పురం గ్రామంలో అక్టోబర్ 15 వ తేదీన ఆర్సెలార్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఫీల్డ్ క్యాప్టీవ్ పోర్ట్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మత్స్యకారుల,భూ సాగు దార్లు తో కలిసి తో కలిసి పోర్టు ఏర్పాటు చేసే సముద్రతీరం, భూములు పరిశీలించారు, ఈ సందర్భంగా సీపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధ పడటం ఎంత వరకు సమంజసం మరో వారం రోజుల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరగబోతుండగా నేటి వరకు కూడా సామాజిక ప్రభావ అంచనా నివేదిక గ్రామాలలో (ఇఐఎ) ప్రజలకు తెలియ పర్చకపోవడం వాస్తవాలను దాసి పెట్టడమే అవుతుంది.డి ఎల్ పురం లో పోర్టు ఏర్పాటు చేయడం వలన బంగామ్మ పేట,డి ఎల్ పురం, అమలాపురం,బోయపాడు,



రాజయ్య పేట గ్రామాలకు చెందిన వేలాది మంది మత్స్యకారుల సముద్రంలో వేటకు వెళ్ళ దానికి అవకాశం లేకుండా పోతుంది, దీని కారణంగా మత్స్యకారుల జీవ-నోపాధి కోల్పోతారు.ఇప్పటికే సముద్ర తీరం కు వేటకు వెళ్ళ దానికి అవకాశం లేకుండా రోడ్డు లు మూసివేశారని తెలిపారు, భవిష్యత్తు లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని తెలిపారు. డి ఎల్ పురం గ్రామంలో సర్వే నెంబర్లు 82, 85 లకు సంబంధించి,గునుపూడి కి గ్రామం సర్వే నెంబర్ 202 లో సాగు లో ఉన్న సాగు దార్లు కు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా ఆ భూములలో ఎలా పోర్టు ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు ప్రభుత్వం ప్రకటించిన సామాజిక ప్రభావ అంచనా నివేదిక లో పోర్టు ఏర్పాటు చేస్తే ఎంత మంది కి ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తారు, జీవనోపాధి కోల్పోయే మత్స్యకారుల కు ఏ విధంగా ఉపాధి కల్పించి ఆదుకుంటారో తెలియజేయలేదు, దీనిని బట్టి చూస్తే పోర్టు కారణంగా రైతులు, మత్స్యకారుల జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంటుంది, అంతే కాకుండా ఈ ప్రాంతం అంతా తీవ్రంగా కాలుష్యంలో కూరుకు పోయి అనేక అనారోగ్యాలు బారిన పడతారని తెలిపారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ నెల పదిహేనోవ తేదీ న జరపతలపెట్టే ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పి.శ్రీనివాస్,కె.గోవింద్, ఎస్.గోవింద్,డి.సత్తిబాబు,డి.తాతాలు, ఎం.కనకారావు, వి.దేముడు,వి.సత్తిబాబు,డి.ముసలయ్య,డి.చంద్రరావు,కె.వెంకటరమణ,కె.కనకారావు,పి.బాబ్జీ,కె.తాతారావు,కె.వీరనానాజీ తదితరులు పాల్గొన్నారు



## స్థానిక ఎన్నికలకు సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్సులు

**దేవరాపల్లి, అక్టోబర్ 8, జయ జయహే :**

స్థానిక ఎన్నికలు సమీపిస్తుండడంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బ్యాలెట్ బాక్స్ లను సిద్ధపరుస్తున్నారు. అంతకముందు పాత ఎంపీడీవో కార్యాలయంలో భద్రపరిచిన బ్యాలెట్ బాక్స్ లను ఎంపీడీవో పరిపాలన అధికారి డి.వి లక్ష్మీనారాయణ సమక్షంలో పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రపరిచి నూతన ఎంపీడీవో కార్యాలయానికి తరలించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్యాలెట్ బాక్స్ లోను సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టారు.



## వైసీపీకి షాక్: గంటా సమక్షంలో 200 మంది టీడీపీలో చేరిక

**విశాఖపట్నం, అక్టోబర్ 8: (జయ జయహే)**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఆనందపురం మండలంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. శొంట్యాం గ్రామానికి చెందిన కోరుకొండ ప్రసాద్ నాయకత్వంలో 200 మందికి పైగా వైసీపీ కార్యకర్తలు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం జెండాలు కప్పుకున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పసుపు కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు టీడీపీ, జనసేన పార్టీలలో చేరడానికి పోటీ పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కూటమి చేతుల్లోనే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయం నమోదు చేయబోతున్నామన్నారు. వైసీపీ రాజకీయ భవిష్యత్ అంధకారం కానుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, అచ్చిబాబు, రాంబాబు, మదపాటి శ్రీను, ఎర్ర రాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని అరికట్టాలి: కలెక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతి, అక్టోబర్ 8, జయ జయహే**

తిరుపతి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన సిబ్బంది, ఎన్నికల సామగ్రి, పోలింగ్ కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే అసత్య, దుష్ప్రచార సమాచారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు భద్రతా చర్యలను పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో గ్రఫీ, సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంటుందని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, డీపీఓ సుశీలాదేవి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహో

# ఒక్క ఫోన్‌కాల్.. హత్య గుట్టురట్టు!

## వీడిన 'దృశ్యం' హత్య మర్మం!




(ప్రతాప్)

సినిమాలో చూసిన తెలివితేటలతో పోలీసులను బురిడీ కొట్టించవచ్చనుకున్నాడు. రెండు వేల కిలోమీటర్లు ప్రయాణించి కన్నతండ్రినే కడతేర్చాడు. హత్యకు సంబంధించిన ఆధారాలేవీ దొరక్కుండా జాగ్రత్తపడ్డానని భావించాడు. కానీ ఒక్క ఫోన్‌కాల్ అతడి పథకాన్ని తలకిందులు చేసింది. సాంకేతిక ఆధారాలతో పోలీసులు హత్య రహస్యాన్ని ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. బిహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది.

సమస్తిపూర్ జిల్లా దర్వా గ్రామానికి చెందిన రఘువీర్ సాహ్నీ (50) రైతు. ఆయన కుమారుడు శివ్‌శంకర్ సాహ్నీ (26) భార్యతో కలిసి గుజరాత్‌లోని సూరత్‌లో నివసిస్తున్నాడు. కుటుంబ భూమి విక్రయం, ఆస్తి వ్యవహారాలపై తండ్రీకొడుకుల మధ్య కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. తనను, భార్యను తండ్రి అవమానిస్తున్నాడనే ఆగ్రహంతో శివ్‌శంకర్ హత్యకు పథకం రచించినట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రముఖ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం' చిత్రంలోని పోలీసులను తప్పుదోవ పట్టించే వ్యూహాల నుంచి అతడు స్ఫూర్తి పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తన కదలికలను పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు సూరత్‌లోనే మొబైల్ స్విచాఫ్ చేశాడు. రైలులో పాట్నా చేరుకుని, అక్కడి నుంచి హాజీపూర్ మీదుగా పటోరి స్టేషన్‌కు వెళ్లాడు. అనంతరం వాహనంలో కొంతదూరం ప్రయాణించి, ప్రధాన రహదారిని తప్పించి పొలాల గుండా సుమారు నాలుగు కిలోమీటర్లు నడిచాడు.

జూలై 26 అర్ధరాత్రి ఇంటికి చేరుకున్న శివ్‌శంకర్, ఆరుబయట నిద్రిస్తున్న తండ్రిపై గొడ్డలితో దాడి చేసినట్లు పోలీసుల ఆరోపణ. తలపై తీవ్ర గాయాలైన రఘువీర్ ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం ఆయుధాన్ని అక్కడే వదిలేసి నిందితుడు తిరిగి సూరత్‌కు వెళ్లిపోయాడు.




హత్య జరిగిన ప్రదేశంలో లభించిన ఆధారాలు కుటుంబంతో పరిచయమున్న వ్యక్తి ప్రమేయాన్ని సూచించాయి. మరోవైపు తండ్రి అంత్యక్రియలకు కుమారుడు హాజరుకాకపోవడం పోలీసులకు అనుమానం కలిగించింది. దీంతో అతడి ప్రయాణ వివరాలు, మొబైల్ కాల్ రికార్డులు, టవర్ లొకేషన్లను పరిశీలించారు.

అక్కడే దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. హత్య అనంతరం తిరుగు ప్రయాణంలో పటోరి వద్ద శివ్‌శంకర్ కొద్దిసేపు మొబైల్ ఆన్ చేసి భార్యకు ఫోన్ చేసినట్లు గుర్తించారు. ఆ సమయంలో నమోదైన టవర్ లొకేషన్ అతడి కదలికలను బయటపెట్టింది. సుమారు 36 గంటల తర్వాత ఫోన్ మళ్లీ సూరత్‌లో పనిచేయడం అనుమానాలను మరింత బలపరిచింది.

సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు అక్టోబర్ 1న సూరత్‌లో శివ్‌శంకర్‌ను అరెస్టు చేశారు. విచారణలో అతడు నేరాన్ని అంగీకరించినట్లు పటోరి పోలీసు అధికారి బీకే మేధావి వెల్లడించారు.

సినిమా కథను అనుకరించి చట్టం నుంచి తప్పించుకోవాలనుకున్న నిందితుడిని, చివరకు అతడు చేసిన చిన్న పొరపాటే పోలీసులకు పట్టించింది. రెండువేల కిలోమీటర్ల ప్రయాణం దాచిన రహస్యాన్ని ఒక్క ఫోన్‌కాల్ బయటపెట్టింది.



### శ్రీకాళహస్తిలో ఘనంగా

# అంగన్‌వాడీ ఉత్సవం

## గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం-- తల్లి, బిడ్డల సంరక్షణపై అవగాహన సదస్సు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 08, జయ జయహే**

శ్రీకాళహస్తి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి (సీడీపీఓ) శాంతి దుర్గా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సిబ్బంది ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలు అందించి సత్కరించారు. అనంతరం ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శాంతి దుర్గా మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్యం, పౌష్టికాహారం, తల్లి--బిడ్డల సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. గర్భధారణ సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, గర్భిణులు, బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### డిజిటల్ తెరల వీక్షణతో

# కంటి సమస్యలు

స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ తెరలు నేటి జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. రోజులో ఎక్కువ సమయం వీటిని చూస్తూ గడపడం, తగినంత నిద్ర లేకపోవడం, ఎక్కువసేపు దగ్గరగా ఉన్న వస్తువులనే చూడడం, శారీరక శ్రమ తగ్గడం, పోషకాహారం తీసుకోకపోవడం, బయట గడిపే సమయం తగ్గిపోవడం వంటి అలవాట్లు కళ్లపై అదనపు భారాన్ని పెంచుతున్నాయి. వయసు పెరిగే కొద్దీ చూపు మందగించడం సహజమేనని చాలామంది భావిస్తారు. అయితే ప్రస్తుత జీవనశైలి కారణంగా చిన్న వయస్సులోనే కళ్ల అలసట, పొడిబారడం, మంట, చికాకు, చూపు సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే తెరలను చూడడం వల్ల కళ్లు ఒక్కసారిగా వృద్ధాప్యానికి గురవుతాయని కాదు. జీవనశైలిలోని కొన్ని అలవాట్లు కళ్లపై ఒత్తిడిని పెంచుతాయి.

**ఎలాంటి స మస్యలు వస్తాయి..**

ఎక్కువసేపు తెరలను చూస్తూ పనిచేసేటప్పుడు మనం సాధారణం కంటే తక్కువగా రెప్పలు వేస్తాం. కొన్నిసార్లు పూర్తిగా రెప్పలు మూయకపోవడం వల్ల కంటి ఉపరితలాన్ని తేమగా ఉంచే పొర అస్థిరంగా మారుతుంది. దీంతో కళ్లు పొడిబారడం, మంట, చికాకు, నీరు కారడం లేదా కంట్లో ఏదో ఉన్నట్లుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఎక్కువసేపు దగ్గరగా ఉన్న వస్తువులపై దృష్టి పెట్టడం వల్ల కళ్లకు అలసట కలుగుతుంది. దగ్గర వస్తువుల నుంచి దూరంలోని వస్తువులను చూసేటప్పుడు దృష్టిని మార్చుకోవడంలో తాత్కాలిక ఇబ్బంది ఏర్పడుతుంది. పిల్లలు, యువతలో ఎక్కువసేపు దగ్గరగా చదవడం లేదా తెరలను చూడడం, బయట తగినంత సమయం గడపకపోవడం వంటి అంశాలు హ్రస్వదృష్టి సమస్య పెరగడంతో సంబంధం కలిగి ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.

**నిద్ర ముఖ్యం..**

కళ్ల ఆరోగ్యానికి నిద్ర కూడా ఎంతో ముఖ్యం. పని, రాత్రివేళ ఫోన్ వినియోగం లేదా ఎక్కువసేపు వినోద కార్యక్రమాలు చూడడం కోసం నిద్రను తగ్గించుకోవడం వల్ల కళ్లు పూర్తిగా కోలుకునే సమయం తగ్గుతుంది.

**జాగ్రత్తలు పాటించాలి..**

అయితే స్క్రీన్ లను చూడడం పూర్తిగా వదిలేయాల్సిన అవసరం లేదు. వాటిని సరైన విధానంలో ఉపయోగించడం ముఖ్యం. ఎక్కువసేపు స్క్రీన్ ను చూసేటప్పుడు 20-20-20 విధానాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి సుమారు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడాలి. తెరను కళ్లకు సౌకర్యంగా ఉండే దూరంలో ఉంచడం, గది వెలుతురు, తెర ప్రకాశాన్ని సరిచేయడం, తరచూ రెప్పలు వేయడం వంటి చిన్న మార్పులు కళ్లపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే చూపు నిరంతరం మసకబారడం, కంటి నొప్పి, కాంతి మెరుపులు, కళ్ల ముందు తేలియాడే మచ్చలు, తీవ్రమైన ఎర్రదనం లేదా చూపులో అకస్మాత్తుగా మార్పు వంటి లక్షణాలను కేవలం తెరల వల్ల వచ్చిన అలసటగా భావించకూడదు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే కంటి వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం.

# నిద్రలేమితో అనేక సమస్యలు..

**రోజూ 6 గంటల కన్నా తక్కువగా నిద్రిస్తు న్నారా.. అయితే జాగ్రత్త.. నిపుణుల హెచ్చరిక.. రోజూ తగినంత నిద్ర పోవడం శరీరానికి విశ్రా ంతిని ఇవ్వడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ కీలక పాత్ర పోషిస్తు ంది. అయితే పని, సామాజిక బాధ్యతలు, ఎక్కువ సమయం తెరల ముందు గడపడం వంటి కారణాలతో చాలామంది నిద్ర కు తగిన ప్రా ధాన్యం ఇవ్వడం లేదు.**



రోజూ తగినంత నిద్రపోవడం శరీరానికి విశ్రాంతిని ఇవ్వడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే పని, సామాజిక బాధ్యతలు, ఎక్కువ సమయం తెరల ముందు గడపడం వంటి కారణాలతో చాలామంది నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ముఖ్యంగా రోజూ ఆరు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవడం అలవాటుగా మారితే, ఉదయం అలసటగా ఉండడమే కాకుండా కాలక్రమేణా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. తగినంత నిద్రలో ఉన్నప్పుడు గుండె వేగం, రక్తపోటు తగ్గుతాయి. దీంతో గుండె, రక్తనాళాలకు విశ్రాంతి లభిస్తుంది. నిద్ర తగ్గినప్పుడు ఈ విశ్రాంతి సమయం తగ్గి రక్తపోటు పెరగడంతో పాటు శరీరాన్ని అప్రమత్తంగా ఉంచే సానుభూతి నాడీ వ్యవస్థ అధికంగా పనిచేస్తుంది.

**అనేక సమస్యలు..**

నిద్రలేమి ప్రభావం కేవలం అధిక రక్తపోటుకే పరిమితం కాదు. ఆకలి, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియను నియంత్రించే హార్మోన్ల సమతుల్యతకూ నిద్ర ముఖ్యమే. తగినంత నిద్రపోని వారిలో అధిక కేలరీలు ఉండే ఆహారాలపై కోరిక పెరుగుతుంది. వ్యాయామం చేయాలనే ఉత్సాహం కూడా తగ్గుతుంది. ఈ పరిస్థితులు దీర్ఘకాలంలో శరీర బరువు పెరగడం, ఊబకాయం, రక్తంలో చక్కెర నియంత్రణ సరిగా లేకపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన ప్రమాద కారకాలుగా మారుతాయి. అయితే ఒక్కరోజు నిద్ర సరిగా లేకపోవడం, ప్రతిరోజూ ఐదు లేదా ఆరు గంటలకే పరిమితమవడం ఒకే రకమైన ప్రభావాన్ని చూపవు. నిద్రలేమి రోజువారీ జీవితంలో అలవాటుగా మారినప్పుడే దీర్ఘకాలిక ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**నిద్ర నాణ్యత ముఖ్యం..**

నిద్ర ఎంతసేపు పడుతున్నామన్నదే కాకుండా, నిద్ర నాణ్యత కూడా అంతే ముఖ్యం. ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోయినా శ్వాస సంబంధిత సమస్యలు, తరచూ నిద్ర మేల్కొనడం, ఒత్తిడి, కొన్ని మందుల దుష్ప్రభావాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా నిద్ర నాణ్యత తగ్గుతుంది. అందువల్ల తగినంత సమయం నిద్రపోయినా విశ్రాంతి లభించకపోతే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. నిద్రపోయేందుకు తరచూ ఇబ్బంది పడడం, రాత్రివేళ పదేపదే మేల్కొనడం లేదా పగటిపూట అధిక నిద్రమత్తు ఉండడం వంటి సమస్యలు కొనసాగితే వైద్యులను సంప్రదించడం అవసరం. సమస్యకు కారణమయ్యే ఇతర ఆరోగ్య పరిస్థితులను గుర్తించడం కూడా ముఖ్యమే.

**జీవగడియారం సరిగ్గా ఉండాలి..**

నిద్రను మెరుగుపరచుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి మేల్కొనడం ద్వారా శరీర జీవ గడియారాన్ని క్రమబద్ధీకరించుకోవచ్చు. సాయంత్రం తర్వాత కెఫీన్‌కు దూరంగా ఉండడం, నిద్రకు ముందు ఎక్కువగా తినకపోవడం, మద్యం వినియోగాన్ని తగ్గించడం, పడకగదిలో అనవసరమైన ఆటంకాలను తొలగించడం ఉపయోగకరంగా ఉంటుంది.

# క్యాన్సర్ రోగులకు భారీగా ఊరట

## 70 శాతం దాకా తగ్గనున్న మందుల ధరలు



క్యాన్సర్ చికిత్స కోసం ఉపయోగించే ఔషధాల ధరలు దాదాపు 70 శాతం వరకు తగ్గనున్నాయి. మొత్తం చికిత్స ఖర్చులో మందుల ధరలే ప్రధాన భాగంగా ఉండటంతో క్యాన్సర్ చికిత్స రోగులపై, వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నది. కొన్ని క్యాన్సర్ మందుల విషయంలో రిటైలర్ ధర(పీటీఆర్), గరిష్ఠ విక్రయ ధర(ఎంఆర్‌పీ) మధ్య ఉన్న భారీ వ్యత్యాసంపై ఇటీవల సుప్రీంకోర్టు ప్రశ్నించడంతో ఇది చర్చనీయాంశమైంది.విచారణ సందర్భంగా రిటైలర్లు సుమారు రూ.2,700కు కొనుగోలు చేసిన ఒక క్యాన్సర్ మందుపై రూ.27,000 ఎంఆర్‌పీ ఉండటాన్ని కోర్టు ఒక ఉదాహరణగా ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో క్యాన్సర్ మందులను మరింత సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం ఇప్పుడు చర్యలు చేపట్టింది. షెడ్యూల్ చేయని అన్ని క్యాన్సర్ నిరోధక మందులపై ట్రేడ్ మార్జిన్‌లను ఎంఆర్‌పీపై 30 శాతానికి పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ కొత్త చర్య వల్ల కొన్ని రకాల క్యాన్సర్ మందుల ఎంఆర్‌పీ 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. రోగులకు ఏటా సుమారు రూ.2,500 కోట్ల మేర ఆదా అవుతుంది.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com